# ప్రజా తపన

prajathapana.com

News that matters




**సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.**

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 96 ఆదివారం 28 మే 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

**న్యూఢిల్లీ :**




ప్రధాని మోదీ అధ్యక్షతన ఢిల్లీ ప్రగతిమైదాన్‌లో నీతిఆయోగ్ సమావేశం జరుగుతోంది. వికాసభారత్ ఏ 2047 అన్న థీమ్‌తో ఈసారి నీతిఆయోగ్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. 2047 నాటికి భారత్ ను పూర్తిగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారత, మౌలిక సదుపాయాల కల్పన వంటి పలు అంశాలపై ప్రధానంగా చర్చించారు. దీంతోపాటు జీ20 సర్వసభ్య సమావేశం, నిర్వహణ.. ఆర్థిక వృద్ధి, తదితర అంశాలపై ప్రధాని ప్రస్తావించారు. ముఖ్యంగా భారత అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.కీలక విషయాలపై నిర్వహిస్తున్న నీతి ఆయోగ్ సమావేశానికి ఏడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోట్ అనారోగ్య కారణాల వల్ల హాజరు కాలేకపోతున్నట్టు వెల్లడించారు. అటు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ మాత్రం ఎలాంటి కారణం చెప్పలేదు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మాత్రం ప్రధానికి లేఖ రాశారు. ఢిల్లీ పాలనా వ్యవహారాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని కూడా ఖాతరు చేయడం లేదని మండి పడ్డారు. అందుకే..తాము ఈ సమావేశాన్ని బైకాట్ చేస్తున్నట్టు వెల్లడించారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా హాజరు కావడం లేదని ప్రకటించారు. పంజాబ్ సమస్యల్ని కేంద్రం పట్టించుకోవడం లేదని, అందుకే బైకాట్ చేస్తున్నామని తేల్చి చెప్పారు. ఇది కేవలం ఫోటో సెషన్‌లాగే మారుతోందని, సమస్యలు పరిష్కారం అవడం లేదని

02

## ప్రతి కార్యకర్తకు అండగా వుంటాను



**నారా చంద్రబాబు నాయుడు**

**రాజమండ్రి**

ప్రతిష్టాత్మకమైన రాజమహేంద్రవరంలో మహానాడు జరుపుకోవడం సంతోషకరమని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం అయన మహానాడు భేటీలో మాట్లాడారు. ప్రపంచంలోనే తెలుగు జాతిని ముందుంచాలని ఈ మహానాడు వేదిక ద్వారా సంకల్పిస్తున్నాను.తెలుగుదేశం పార్టీ జెండా చూస్తే ఎక్కడ లేని ఉత్సాహం వస్తుంది. శుభానికి సూచకం పసుపు, రైతుకు చిహ్నం నాగలి, సంక్షేమంగా చక్రాలు, కామన్ మ్యాన్ వాహనం సైకిల్ గుర్తు ఎన్టీఆర్ సృష్టి. 4 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశారు. తప్పుడు కేసులు పెట్టారు. జీవో నెం.1 వంటి చీకటి జీవోలను తెచ్చారు.ఏ ఒక్క నాయకుడు

02



## హైకోర్టులో అవినాష్‌కు ఊరట

**బుధవారం వరకు అరెస్టు వద్దని సీబీఐకి ఆదేశం**

**హైదరాబాద్ :**

వివేక హత్య కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఆయన్ని బుధవారం వరకు అరెస్టు చేయొద్దని ఆదేశించింది. సుదీర్ఘ వాదనలు విన్న హైకోర్టు మధ్యంతర తీర్పు వెల్లడించింది. తుది తీర్పు బుధవారం చెప్పబోతున్నట్టు తెలిపింది. సుదీర్ఘ వాదనలు సాగుతున్న టైంలో అవినాష్ తరఫు లాయర్ కలుగుచేసుకొని తన క్లైయింట్ తల్లి ఆరోగ్య పరిస్థితి బాగాలేదని వివరించారు. ప్రస్తుతం అవినాష్ తల్లి హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని ఆపరేషన్ చేయాల్సి ఉంటుందన్నారు. బుధవారం వరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా సీబీఐని ఆదేశించాలని రిక్వస్ట్ చేశారు. అవినాష్ రెడ్డి

02

# ప్రారంభం కానున్న కొత్త పార్లమెంట్ భవనం

**ప్రతి నిర్మాణంలోనూ భారతీయత**

**న్యూఢిల్లీ :**

పార్లమెంట్ అంటే దేశ సంస్కృతిని, చరిత్రను, ఉనికిని చాటి చెప్పే భవనం. ఇంతటి కీలకమైన భవంతి. ..హుందాగానే కాదు...అందంగానూ కనిపించాలి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం చాలా జాగ్రత్తలు తీసుకుంది. పార్లమెంట్‌ని అందంగా తీర్చి దిద్దేలా చొరవ చూపించింది. దాదాపు 60 వేల మంది కార్మికుల కృషితో ఇది రూపు దిద్దుకుంది. పార్లమెంట్ విషయంలో ముఖ్యంగా మాట్లాడుకోవాల్సింది ఇంటీరియర్ గురించే. ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేసింది కేంద్రం. ఇందులో ప్రతి నిర్మాణమూ గ్రాండ్‌గా కనిపించింది. సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతీకగా ఇంటీరియర్‌ని డిజైన్ చేశారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నుంచి టేకుని తెప్పించారు. మిర్జాపూర్ నుంచి కార్పెట్‌లు తీసుకొచ్చారు. ఫ్లోరింగ్ కోసం త్రిపుర నుంచి కర్ర పట్టుకొచ్చారు. రాజస్థాన్ నుంచి రాళ్లు వచ్చాయి. ఇలా రకరకాల రాష్ట్రాల నుంచి మెటీరియల్ తీసుకొచ్చి లోపల అందంగా తీర్చి దిద్దారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్‌కి ఇది

02





## రాజ్యంగ పరిరక్షణకోసమే మా పోరాటం -అరవింద్ కేజ్రీవాల్

**హైదరాబాద్**

ముఖ్యమంత్రి కేసీఆర్ తో సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ పోరాటం ఢిల్లీ కోసం మాత్రమే కాదు దేశం కోసమని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఈ పోరాటం రాజ్యాంగ

02

## గొబెల్స్ కు అసలు వారసులు బీఆర్ఎస్ నేతలే

**హైదరాబాద్**



రాష్ట్ర ఆర్థిక ప్రగతిపై ప్రతిపక్షాలు చేసేది గోబెల్స్ ప్రచారమైతే. 9 ఏళ్లుగా అబద్ధాల పాలన చేసే మిమ్మల్ని ఏమనాలి హరీష్ రావని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల అన్నారు. గోబెల్స్ ప్రచారానికి అసలుసిసలు వారసులు మీరు, మీ ముఖ్యమంత్రి. బంగారు తునక అని చెప్పి 4.50లక్షల కోట్ల అప్పుల కుప్ప చేశారు. అంత అప్పు చేసినా రుణమాఫీకి డబ్బు లేదు. డబుల్ బెడ్ రూంలకు డబ్బు లేదు. కొత్త పెన్షన్లకు డబ్బు లేదు. చివరకు జీతాలు ఇవ్వడానికి కూడా దిక్కులేక ఆస్తులు అమ్ముతున్నారు. మీరు చేసిన అప్పులకు ఏడాదికి రూ.30వేల కోట్ల మిత్తీలే కట్టాలి. దేశానికి తెలంగాణ దిక్సూచి అంటే రాష్ట్రాన్ని అమ్మేసి, అంధకారంలో నెట్టేయడమా? 50 లక్షలకు నిరుద్యోగులు పెరగడం ప్రగతి అంటారా? 9 ఏళ్లలో ముష్టి 65వేల ఉద్యోగాలు

02

## అమెరికాలో ఫెడరల్ హాలిడేగా దీపావళి.. చట్టసభలో బిల్లు

**న్యూ ఢిల్లీ :**

;చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగకు అగ్రరాజ్యం అమెరికా లో ఫెడరల్ హాలిడే ప్రకటించాలని కోరుతూ యూఎస్ హౌస్ ఆఫ్ రెప్రజెంటేటివ్స్ ఓ బిల్లును ప్రతిపాదించింది. 'దివాళీ డే యాక్ట్' పేరుతో రూపొందించిన ఈ బిల్లును డెమొక్రాటిక్ పార్టీకి చెందిన సభ్యురాలు గ్రేస్ మెంగ్ శుక్రవారం చట్టసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దివాళీ డే యాక్ట్‌ను సభలో ప్రవేశపెడుతున్నందుకు గర్వంగా, సంతోషంగా ఉందని

02



## 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపించారు. ఇక బీజేపీతో కయ్యం పెట్టుకున్న బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఈ సమావేశానికి హాజరు కావడం లేదు. ఆయనతో పాటు వెస్ట్ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, బిహార్ సీఎం నితీష్ కుమార్ కూడా రాలేదు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ విదేశీ పర్యటనలో ఉండటం వల్ల హాజరు కాలేదుతెలంగాణ సీఎం కేసీఆర్, బెంగాల్ సీఎం మమత, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, బీహార్ సీఎం నితీష్‌కుమార్ ఈ సమావేశానికి రాలేదు. అయితే, నీతిఆయోగ్ సమావేశంలో గతంలో తాము ప్రస్తావించిన సమస్యలకు ఇప్పటికి పరిష్కారం లభించలేదన్నారు మమత. అందుకే ఈ సమావేశానికి హాజరుకావడం లేదని వివరణ ఇచ్చారు. ఈ సమావేశానికి హాజరవ్వాలనుకున్న తెలంగాణ సీఎం కేసీఆర్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చివరగా నిర్ణయాన్ని మార్చుకున్నారు. వీరి నిర్ణయం తర్వాత కేంద్రం తీసుకువచ్చిన ఆర్డినెన్స్ కు వ్యతిరేకంగా ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ బహిష్కరించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించాలని నిర్ణయం తీసుకున్నారు

## ప్రతి కార్యకర్తకు అండగా వుంటాను

(మొదటిపేజీ తరువాయి)

భయపడలేదు. మాచర్ల నియోజకవర్గంలో చంద్రయ్యను చంపే ముందు జగన్ అంటే వదిలిపెడతామని చెప్పినా కూడా జై తెలుగుదేశం అన్నారు. అందుకే ఆయన పాడె మోసాను.

ప్రతి ఒక్క కార్యకర్తకు చంద్రన్న అండగా ఉంటాడు. కార్యకర్తల సంక్షేమం, అభివృద్ధి నా ధ్యేయం.

సంక్షేమ కార్యక్రమాలకు చిరునామా తెలుగుదేశం పార్టీ. ఎన్టీఆర్ రూ.2 కేజీ బియ్యం, పక్కా ఇళ్లు, సగం ధరకే కరెంట్, పించన్ ప్రారంభం ఎన్టీఆర్ తోనే. ఫించన్ 10 రెట్లు పెంచిన పార్టీ టీడీపీ. వ ం ద ల కొద్ది సంక్షేమ పథకాలకు పేదలకు అందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. హైదరాబాద్ లో సంపద సృష్టించి ప్రపంచ పటంలో ఉంచిన ఘనత టీడీపేకే దక్కుతుంది. 2014లో అధికారంలోకి వచ్చిన తరువాత 2029కి దేశంలో నెంబర్ వన్ రాష్ట్రన్ని ఉంచాలని ప్రణాళికలు రచించాం. వ్యవసాయ రంగాన్ని 11 శాతం వృద్ధి చెందించాం, జలవనరులకు రూ.64వేల కోట్లు ఖర్చు చేశాం. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులు తెచ్చాం. అవి గ్రౌండ్ అయ్యి ఉంటే 30 లక్షల మందికి ఉద్యోగాలు దొరికి ఉండేవి. ఒక్క చాన్స్ అన్నాడు, ముద్దులు పెట్టాడు, తండ్రి లేని బిడ్డను అన్నాడు, కోడి కత్తి డ్రామా ఆడి ఒక సైకో అధికారంలోకి వచ్చాడు. ప్రజావేదిక ద్వారా విధ్వంసానికి నాంది పలికాడు. పరిపాలన రివర్స్ లో పెట్టాడు. రాష్ట్రం భవిష్యత్ దెబ్బతింది. అమరావతిని సర్వనాశనానికి పూనుకున్నాడు. మూడు రాజధానుల పేరుతో రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేశారు. పోలవరం పూర్తి అయ్యి నదుల అనుసంధానం జరిగితే ప్రతి ఎకరాకు నీరందించాలని పనులు చేస్తే పోలవరాన్ని గోదావరిలో కలిపేశారు. ఒక్క రోడ్డు వేసిన ధాఖలాలు లేవు. వ్యవసాయం పూర్తిగా భ్రష్టుపట్టింది. ఎక్కడికక్కడ అవినీతి పెరిగిపోయింది. పెట్టుబడులు రావడం లేదు, జాబ్ క్యాలెండర్ లేదు. నిరుద్యోగులు ఏం చేయాలని దిక్కు తెలియని పరిస్థితి. చదువు కోవాలంటే పక్క రాష్ట్రాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తుంది. లేని చట్టం పేరుతో దిశ పోలీస్ స్టేషన్ ను రాజమండ్రిలో జగన్ ప్రారంభించారు. హోదా వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పి అధికారంలోకి వచ్చాక కేసుల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు. ఇచ్చిన ఒక్క హామీని నిలబెట్టుకోలేదు. అమ్మ ఒడి నాటకం, నాన్నబుడ్డి వాస్తవం. మద్యపాన నిషేదం అని హామీనిచ్చి మద్యాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకుంటున్నారు. జగన్ చేసిన అక్రమాలను చెప్పుకోవాలని ఇలాంటి మహానాడులు ఎన్నో కావాలి. జలజీవన్ మిషన్ 18వ స్థానంలో ఉన్నాం. రైతుల ఆత్మహత్యలో ఏపీ 3 స్థానం, అప్పుల్లో 1వ స్థానం, విదీశీ పెట్టుబడుల్లో 14 స్థానంలో ఉంది. రి చె న్ ్ట సీఎం జగన్ రెడ్డి. పేదలు అత్యధికంగా ఉన్న రాష్ట్రంలో ముఖ్యమంత్రి మాత్రం ధనికుడు,. ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించకపోవడంలో ప్రైవేట్ ఆసుపత్రులన్ని సహాయ నిరాకరణ చేశారు. తిరుమలలో గంజాయి వ్యాపారం. 6 నెలల్లో చెత్తపన్నును ఒకే సారి తీసుకుంటామని చెబుతున్నారు. గత 4 నెలల్లో ఏదో ఒక రోజు ఏదో ఒక అక్రమం, అరాచకం, దుర్మార్గం జరుగుతున్నాయి. దేశంలో అందరి ముఖ్యమంత్రుల ఆస్తులు కలిస్తే రూ.500 కోట్లు ఒక్క ఏపీ ముఖ్యమంత్రి ఆస్తి రూ.510 కోట్లు. పేద రాష్ట్రానికి ధనిక ముఖ్యమంత్రి. ఇసుక, మద్యం, భూములు, ఖనిజ సంపద ఏది దొరికితే అది దోచుకుంటున్నారు. రూ.2.27 లక్షల కోట్లు ఇప్పటి వరకు దోచుకున్నారు. దేశంలోనే అత్యధిక ధరలు ఉండే రాష్ట్రం ఏపీ, ఎక్కువ కేసులు పెట్టే రాష్ట్రం కూడా ఏపీనే. ఎక్కడో ఉండే అమూల్ ను ఇక్కడకు తెచ్చారు మన అమూల్ బేబి. ప్రతి స్కీమ్ లోను స్కాం. స్కాంలో జగన్ రెడ్డిది మాస్టర్ మైండ్. సైకో రెడ్డిది అబద్దాల పొట్ట. కోడి కత్తి డ్రామా నుంచి వివేకానంద రెడ్డి వరకు అన్ని అబద్దాలే. రావణాసురుడు సీతను అపహరించడానికి మారు వేషంలో వస్తాడు. అలాగే జగన్ రెడ్డి ప్రజలను సర్వనాశనం చేయడానికి వచ్చాడు. రూ.2000 నోట్లు ఎక్కడా కనపడలేదు. దేశంలోని నోట్లన్ని జగన్ రెడ్డి గ్యాంగ్ దాచిపెట్టుకున్నారు. డిజిటల్ కరెన్సీకి నాంది పలికిన ప్రభుత్వం టీడీపీ. పెద్ద నోట్లను రద్దు చేస్తేనే నీతి వంతమైన ప్రభుత్వం వస్తుందని ఎప్పుడో చెప్పామని గుర్తు చేసారు.

## హైకోర్టులో అవినాష్‌కు ఊరట

(మొదటిపేజీ తరువాయి)

లాయర్ అభ్యర్థనపై మీరేమంటారు అని సీబీఐని అడిగింది హైకోర్టు. మూడు రోజులు టైం ఇవ్వడానికి ఏమైనా అభ్యంతరం ఉందాని అని అడిగింది. అయితే దానికి సీబీఐ అభ్యంతరం లేదని చెప్పడంతో బుధవారం వరకు అవినాష్‌కు ఊరట కల్పించింది. అప్పటి వరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. వివేక హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్ఆర్‌సీపీ ఎంపి అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్‌లో సుదీర్ఘ వాదనలు జరిగాయి. కేసు దర్యాప్తులో అవినాష్ ఎక్కడ సహకరించడం లేదని అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తున్నారని సీబీఐ తరఫున న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. హత్యకు మూడు నెలల ముందే కుట్ర జరిగిందని వివరించారు. రాజకీయ కోణంలోనే హత్య జరిగిదని పేర్కొన్నారు. ఏ ఆధారాలతో అవినాష్‌పై అభియోగాలు మోపుతున్నారని సీబీఐ హైకోర్టు వెకేషన్ బెంచ్ ప్రశ్నిస్తే... ఓ సీల్డ్ కవర్‌లో సాక్షుల వాంగ్మూలాలను సమర్పించారు. ప్రస్తత దశలో పిటిషనర్‌కు ఆ వివరాలు ఇవ్వలేమని సీబీఐ చెప్పేసింది. హత్య జరిగిన రోజున నిందితుడు అవినాష్ ఇంట్లో ఉన్నారని ఎలా చెప్తారని ప్రశ్నించింది కోర్టు. ఆధారాల సేకరణ ఎందుకు ఆలస్యమైందని క్వశ్చన్ చేసింది. లోక్ సభ అభ్యర్థిగా అవినాష్‌ను అనధికారికంగా ముందే ప్రకటించారు కదా ఆయన్ని అందరూ సమర్థిస్తున్నారు కదా అని కోర్టు ప్రశ్నించింది. 2017 ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే మేనేజ్ చేసి ఉండొచ్చుకదా... హత్య చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని కోర్టు క్రాస్ ఎగ్జామిన్ చేసింది. గదిలో రక్తం తుడిస్తే ఏమవుతుందని కోర్టు ప్రశ్నించింది. శరీరంపై గాయాలు ఉంటే అది హత్య అని తెలుస్తుంది కదా అని అనుమానం వ్యక్తం చేసింది. హత్య అని తెలిసినప్పుడు రక్తపు మరకలతో అవసరం ఏముంటుందని అడిగింది. అవినాష్ వాట్సాప్ డేటా తీసుకున్నారా అని కోర్టు అడిగింది. ఏ 1 వాట్సాప్ డేటా తీసుకున్నారా అని అడిగింది. దీనికి సమాధానం చెప్పిన సీబీఐ... చాట్ చేయలేదని గంగిరెడ్డి చెప్పారని పేర్కొంది. మరి తెల్లవారు జామున అవినాష్ ఎవరితో చాట్ చేశారని అడిగింది. అది ఆయన ఫోన్ స్వాధీనం చేసుకుంటే తెలుస్తుందని సమాధానం చెప్పింది. ఐపీడీఆర్ ద్వారా వాట్సాప్ కాల్ గురించి మాత్రమే తెలుస్తుందని చెప్పింది. ఆ టైంలో ఎవరెవరి వాట్సాప్ యాక్టివ్‌లో ఉందని కోర్టు అడిగింది. ఇంత కీలకమై కేసులో అవినాష్ ఫోన్ ఎందుకు స్వాధనం చేసుకోలేదని ప్రశ్నించింది తెలంగాణ హైకోర్టు.

### నెల రోజుల ముందు నుంచే కుట్ర

వివేక హత్య కేసులో వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై వరుసగా రెండో రోజు తెలంగాణ హైకోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. శుక్రవారం సుదీర్ఘంగా అవినాష్ రెడ్డి న్యాయవాది, సునీత తరఫున న్యాయవాది వాదనలు వినించారు. ఇవాళ సీబీఐ తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తున్నారు. ఈ కేసులో జాప్యం చేసి లబ్ది పొందాలని అవినాష్ రెడ్డి చూస్తున్నారని సీబీఐ తరఫు న్యాయవాది వాదించారు. విచారణకు పిలిచినప్పుడల్లా ఏదో కారణంతో గైర్హాజరు అవుతున్నారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారని సీబీఐ తరఫున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ అనిల్ వాదనలు వినిపించారు. వివేక హత్య కేసు విచారణకు అవినాష్ రెడ్డి అసలు సహకరించడం లేదని దర్యాప్తులో మొదటి నుంచీ అడుగడుగునా అడ్డుకుంటున్నారని వాదించింది సీబీఐ. దర్యాప్తును ఓ పద్ధతి ప్రకారం చేస్తున్నామని వివరించారు. విచారణ అవినాష్‌కు నచ్చినట్టు చేయబోమన్నారు. ఇప్పటి వరకు చాలా మందిని విచారించామన్న సీబీఐ కొందర్ని అరెస్టు చేసినట్టు పేర్కొంది. కానీ అవినాష్ రెడ్డి మొదటి నుంచి విచారణకు సహకరించడం లేదని మిగతావారికి లేని ప్రత్యేకత అవినాష్‌కు ఎందుకని ప్రశ్నించా?ర. సాధారణ కేసుల్లో ఇంత సమయం తీసుకుంటారా అని ప్రశ్నించారు వెకేషన్ బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్. వివేక హత్య కేసులో చాలా కారణాలు తెరపైకి వస్తున్నాయని. అసలు ప్రధాన కారణమేంటని ప్రశ్నించారు. దీనికి సమాధానంగా సీబీఐ తరఫు న్యాయవాది వాదిస్తూ రాజకీయ ఉద్దేశాలే ఈ హత్యకు ప్రధాన కారణమని తేల్చారు. హత్యకు నెలరోజుల ముందు నుంచే కుట్ర ప్రారంభమైందన్నారు. ఫోన్ కాల్స్ ఆధారంగా అవినాష్ రెడ్డిని కేసులో ఇరికించాలని చూస్తున్నారని ఆయన తరఫు లాయర్లు వాదించారు. వివేకానందరెడ్డిది హత్యో, గుండెపోటో చెప్పడానికి అవినాష్ రెడ్డి లాయరో, డాక్టరో కాదన్నారు. 2020 జులై 9న సీబీఐ ఈఎఫ్ఐ నమోదు చేసి 2021 జులై 21న రంగన్నను సీబీఐ విచారించిందని అవినాష్ రెడ్డి లాయర్ కోర్టుకు తెలిపారు. రంగన్న స్టేట్‌మెంట్ రికార్డు చేసి సంవత్సరం పాటు వదిలేశారని, స్టేట్‌మెంట్‌లో క్లియర్‌గా నలుగురి వివరాలు చెప్పాడని అవినాష్ లాయర్ అన్నారు. కానీ సీబీఐ నెలరోజుల పాటు దస్తగిరిని విచారణకు పిలవలేదని, దస్తగిరిని ఒక్కసారి కూడా అరెస్ట్ చేయలేదని అవినాష్ లాయర్ వాదించారు. మున్నా దగ్గర డబ్బు దొరికినా ఛార్జ్‌షీట్‌లో సాక్షిగా పేర్కొనలేదని, దస్తగిరి స్టేట్‌మెంట్‌లో అవినాష్ పేరు ఎక్కడైనా చెప్పాడా? అని జడ్జి ప్రశ్నించారు. దస్తగిరి దగ్గర 3 సార్లు 161 కింద సీబీఐ స్టేట్‌మెంట్ తీసుకుందని, మొదటి స్టేట్‌మెంట్‌లో ఎక్కడ అవినాష్ గురించి చెప్పలేదని అవినాష్ లాయర్ చెప్పారు. చివరి స్టేట్‌మెంట్‌లో గంగిరెడ్డి తనతో చెప్పిన వ్యాఖ్యలలో అవినాష్ తమ వెనుకాల ఉన్నాడని చెప్పినట్టు స్టేట్‌మెంట్ ఇచ్చారని లాయర్ పేర్కొన్నారు.

### సునీత తరపు లాయర్ ఏం వాదించారంటే ?

వివేకా గుండె పోటుతో చనిపోయాడని చెప్పారని, రక్తపు వాంతులతో మృతి చెందినట్లు చెప్పారని, హత్య జరిగితే.. గుండె పోటు అని ఎలా చెపుతారని సునీతారెడ్డి తరుపు న్యాయవాది వాదించారు. ఇందులో కుట్ర దాగి ఉందని, రాజారెడ్డి, గంగి రెడ్డి హాస్పిటల్ నుంచి వచ్చి కుట్లు వేశారని న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ఈ ప్రక్రియ జరిగేటప్పుడు అవినాష్ రెడ్డి, కృష్ణారెడ్డి, గంగిరెడ్డి, శంకర్ రెడ్డి, మనోహర్ రెడ్డి తదితరులు ఉన్నారని సునీతారెడ్డి తరుపు న్యాయవాది రవిచంద్ వాదించారు. దాదాపుగా గంట సేపు సునతారెడ్డి తరపు లాయర్.. న్యాయమూర్తికి తన వాదనలు వినిపించారు.

## ప్రారంభం కానున్న కొత్త పార్లమెంట్ భవనం

(మొదటిపేజీ తరువాయి)

ప్రతీక అని కేంద్రం చెబుతోంది. ఎరుపు, తెలుపు శాండ్‌స్టోన్స్‌ని రాజస్థాన్‌లోని సర్మతుర నుంచి తెప్పించారు. అప్పట్లో ఢిల్లీలోని ఎర్రకోట నిర్మాణానికి ఇక్కడి రాళ్లనే వాడారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నుంచి టేకుని తీసుకొచ్చారు. కేసరియా గ్రీన్ స్టోన్‌ని ఉదయ్‌పూర్ నుంచి తెప్పించారు. అజ్మేర్ నుంచి రెడ్ గ్రనైట్, రాజస్థాన్‌లోని అంబాజీ నుంచి మార్బుల్‌ను పట్టుకొచ్చారు. ఫర్నిచర్ అంతా ముంబయిలోనే తయారైంది. కేంద్ర పాలిత ప్రాంతమైన దమన్ అండ్ దియు నుంచి ఫాల్ సీలింగ్ స్టీల్ స్ట్రక్చర్‌ని తీసుకొచ్చారు. వీటినే రాజ్యసభ, లోక్‌సభ సీలింగ్ కోసం వినియోగించారు. అశోక చిహ్నాన్ని తయారు చేసేందుకు ఔరంగాబాద్, జైపూర్ నుంచి మెటీరియల్ తెప్పించారు. లోక్‌సభ, రాజ్యసభ గోడలపై కనిపించే అశోక చక్రాన్ని మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో తయారు చేశారు. అబూ రోడ్, ఉదయ్‌పూర్‌కి చెందిన శిల్పులు రాళ్లను చెక్కారు. హరియాణాలోని చర్ఖీ దద్రీ నుంచి మేనుఫ్యాక్చర్డ్ శాండ్ తెప్పించారు. కాంక్రీట్ మిక్స్‌లో ఇదే వినియోగించారు. హరియాణా,యూపీ నుంచి యాష్ బ్రిక్స్ తెప్పించి నిర్మించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ పార్లమెంట్‌ని ప్రారంభించి జాతికి అంకితమిస్తారు. ఇదే క్రమంలో అత్యంత పవిత్రమైన సెంగోల్‌ని లోక్‌సభలో పొందు పరుస్తారు. బ్రిటీష్ నుంచి భారత్‌కు అధికార బదిలీకి చిహ్నంగా అప్పట్లో దీన్ని నెహ్రూకి బహూకరించారని చరిత్ర చెబుతోంది. కొత్త పార్లమెంట్‌లో సీటింగ్ కెపాసిటీ భారీగా పెరిగింది. లోక్‌సభలో 888 మంది కూర్చునేందుకు వీలుంటుంది. రాజ్యసభలో 300 మంది కూర్చోవచ్చు. దాదాపు 25 పార్టీలు ఈ ప్రారంభోత్సవానికి హాజరవుతున్నాయి. అయితే...20 విపక్షాలు మాత్రం ఈ కార్యక్రమాన్ని బైకాట్ చేశాయి. న్యూ పార్లమెంట్ ఫస్ట్ లుక్ వీడియోను రిలీజ్ చేశారు. 1.48 నిమిషాల నిడివి గల వీడియోలో కొత్త పార్లమెంట్ భవనాన్ని చూపించారు. ప్రధాన ద్వారం నుండి లోపలకి ప్రవేశిస్తూ.. ప్రారంభం అవుతుంది ఈ ఫస్ట్ లుక్ వీడియో. పార్లమెంట్ భవనం లోపలి, బయటి దృశ్యాలను చిత్రీకరించారు. లోక్ సభ, రాజ్యసభ.. ఈ రెండు సభల్లో సభ్యుల సీటింగ్ అమరికను చూపించారు.

### ఆధునికత మేళవించిన సంసద్ భవన్

ఆధునిక హంగులు, అత్యాధునిక సాంకేతికతతో నిర్మించిన కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఈ నెల 28వ తేదీన(ఆదివారం) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా న్యూ పార్లమెంట్ ఫస్ట్ లుక్ వీడియోను రిలీజ్ చేశారు. 1.48 నిమిషాల నిడివి గల వీడియోలో కొత్త పార్లమెంట్ భవనాన్ని చూపించారు. ప్రధాన ద్వారం నుండి లోపలకి ప్రవేశిస్తూ.. ప్రారంభం అవుతుంది ఈ ఫస్ట్ లుక్ వీడియో. పార్లమెంట్ భవనం లోపలి, బయటి దృశ్యాలను చిత్రీకరించారు. లోక్ సభ, రాజ్యసభ.. ఈ రెండు సభల్లో సభ్యుల సీటింగ్ అమరికను చూపించారు.

## రాజ్యంగ పరిరక్షణకోసమే మా పోరాటం -అరవింద్ కేజ్రీవాల్

(మొదటిపేజీ తరువాయి)

పరిరక్షణ కోసం. ఢిల్లీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ ఉన్నప్పుడు అధికారాలు అన్ని రాష్ట్ర ప్రభుత్వం వద్దనే ఉండే...ఆమ్ ఆద్మీ ప్రభుత్వం వచ్చిన మూడు నెలలకే అధికారాలను తీసివేశారు. మేము 8 ఏళ్ళు ఢిల్లీ ప్రజల కోసం పోరాటం చేసాము...సుప్రీంకోర్టు లో 8 ఏళ్ల తరువాత న్యాయం జరిగింది. సుప్రీంకోర్టు లో న్యాయం జరిగినా..దానిని కాదని కేంద్రం ఆర్డినెన్స్ తెచ్చింది. సుప్రీంకోర్టు లోనే న్యాయం జరగకపోతే దేశ ప్రజలు ఎక్కడి వెళ్లి చెప్పుకోవాలి. మోడీ ప్రభుత్వం ఢిల్లీ ప్రజలకు ఛాలెంజ్ చేస్తున్నారు. నాన్ బీజేపీ ప్రభుత్వం ఉన్న ఏ రాష్ట్రాన్ని కేంద్రం పాలన చేసుకొనివడం లేదు. ఈడీ, సీబీఐ పంపి బెదిరించి ఎమ్మెల్యేలను కొంటారు ప్రభుత్వాలను కూల్చుతారు. నేను దేశమంతా తిరుగుతా.. .దేశ ప్రజలకు కోసం. రాజ్యసభ లో ఈ ఆర్డినెన్స్ ను అడ్డుకోవాలని నాన్ బీజేపీ పారీ ్టలను కోరుతున్నాను. ఆర్డినెన్స్ ను అడ్డుకోని మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్తున్నారని అన్నారు.

## గొబెల్స్ కు అసలు వారసులు బీఆర్ఎస్ నేతలే

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వడం గొప్ప విషయమా..? ఒక్క గ్రూప్-1 ఉద్యోగం కూడా ఇవ్వలేదు మీ పాలనలో.. ఉద్యోగాలు రాక యువత ఉరికొయ్యలకు వేలాడటం రాష్ట్ర అభివృద్ధా? లక్ష రుణమాఫీ అని చెప్పి 30 లక్షల మంది రైతులను మోసం చేశారు. 9 వేల మంది రైతులు ఆత్మహత్యలకు కారణం అయ్యారు. నిధులు మీకే,నీళ్ళు మీకే,నియామకాలు మీకే.. ఇదేనా బంగారు తెలంగాణ? 1.20లక్షల కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే 1.52 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు ఇవ్వడం ప్రగతికి అద్దం పట్టినట్లా..? విద్యుత్ సంస్థలను దివాలా తీసి, 26వేల కోట్ల అప్పులకు నెట్టారు. ఆర్టీసీని ఆదుకుంటామని చెప్పి, రూ.10వేల కోట్ల అప్పుల్లో ముంచారు. 26వేల మందికే డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చి, మిగతా ఇల్లు లేని 30లక్షల మందిని మోసం చేశారు. 9 లక్షల కొత్త రేషన్ కార్డుల అప్లికేషన్లకు దిక్కే లేదు. ఫీజు రీయింబర్స్మెంట్ కింద 18 లక్షల మంది విద్యార్థులకు రూ.5వేల కోట్లు ఎగ్గొట్టారు. రూ.800కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలు ఎగ్గొట్టారు. జీవోలు ఇచ్చి రూ.2వేల కోట్ల నిధులివ్వకుండా సర్పంచులను చంపుకుతింటున్నారని అన్నారు. 18.70 లక్షల కుటుంబాల్లో కేవలం 32వేల మందికే దళితబంధు ఇచ్చారు. అందులో సగం మీ ఎమ్మెల్యేలే బుక్కారు. ఇలా చెప్పుకుంటూ పోతే మీ మోసాలు రాస్తే రామాయణం.. వింటే మహాభారతం! అయ్యా మంత్రి గారు.. వెనకబాటు నుంచి వెలుగులోకి కాదు.. వెనకబాటు నుంచి రాష్ట్రాన్ని మీ ధనదాహంతో అంధకారంలోకి నెట్టారు. తొమ్మిదేళ్ళ పాలనలో ప్రజలు అప్పుల పాలైతే ..మీ బంధిపోట్ల రాష్ట్ర సమితి నేతల ఆస్తులు అంతకంతకూ పెరిగినయ్. మీ పార్టీ అకౌంట్ లో 12 వందల కోట్లు జమ చేశారు. మీ అరాచకాలను ఎవరైనా ప్రశ్నిస్తే అరెస్టులు.. గృహ నిర్భందాలు?సంకెళ్లు..! మీ గోబెల్స్ ప్రచారాన్ని తిప్పికొట్టి దొంగల పాలనను అంతం చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆమె అన్నారు.

## అమెరికాలో ఫెడరల్ హాలిడేగా దీపావళి.. చట్టసభలో బిల్లు

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. దీపావళి పండగ రోజును ఫెడరల్ హాలిడేగా ప్రకటించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ బిల్లు తొలుత పార్లమెంట్‌లో పాస్ కావాల్సి ఉంటుంది. అనంతరం అధ్యక్షుడు సంతకంతో చట్టం అవుతుంది. ఈ బిల్లుపై చట్టసభ్యులు, అమెరికాలోని భారతీయ కమ్యూనిటీ హర్షం వ్యక్తం చేస్తోంది. మరోవైపు ఈ బిల్లును స్వాగతిస్తున్నట్లు న్యూయార్క్ అసెంబ్లీ సభ్యురాలు జెన్నిఫర్ రాజ్‌కుమార్ ప్రకటించారు. ఈ సంవత్సరం దీపావళి పండగను ఫెడరల్ హాలిడేగా జరుపుకొందామని అన్నారు. అమెరికాలో స్థిరపడిన దక్షిణాసియా దేశస్థులు అనుసరించే సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించుకున్నట్టవుతుందని వ్యాఖ్యానించారు. బిల్లు చట్టసభలో ఆమోదం పొందితే అమెరికా ఫెడరల్ హాలిడేస్‌లో 12వదిగా నిలవనుంది. అమెరికాలో ప్రస్తుతం 11 ఫెడరల్ హాలీడేస్ మాత్రమే ఉన్నాయి. న్యూ ఇయర్, మార్టిన్ లూథర్ కింగ్ జయంతోత్సవాలు, ప్రెసిడెంట్స్ డే, మెమొరియల్ డే, జునెటెంత్ డే, ఇండిపెండెన్స్ డే, లేబర్ డే, కొలంబస్ డే, వెటరన్స్ డే, థాంక్స్ గివింగ్ డే, క్రిస్మస్ డే సందర్భంగా అమెరికా వ్యాప్తంగా అధికారికంగా సెలవు ఉంటుంది. ఇపుడు దీపావళికి ఫెడరల్ హాలీడేగా ప్రకటిస్తే 12వ ఫెడరల్ హాలీడేగా నిలవనుంది.

# అచ్చెన్నాయుడుపై దువ్వారి వాణి...

**శ్రీకాకుళం :**

శ్రీకాకుళం జిల్లా టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిగా.. జడ్పీటీసీ సభ్యురాలు దువ్వాడ వాణిని ఖరారు చేసినట్లు.. ఆమె భర్త, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వెల్లడించారు. గత నెల శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా.. ముఖ్యమంత్రి జగన్ దువ్వాడ శ్రీనివాస్ పేరును ప్రకటించారు. ఇది జరిగిన నెల రోజుల్లోనే ఆయన సతీమణి దువ్వాడ వాణి పేరును ప్రకటించడం హాట్ టాపిక్‌గా మారింది.అయితే.. ఇటీవల కాలంలో దువ్వాడ శ్రీనివాస్, వాణి దంపతుల మధ్య విభేదాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కానీ ఆ ప్రచారం అంతా తప్పు అని మీడియా సమావేశం పెట్టి దువ్వాడ శ్రీనివాస్ వెల్లడించారు. స్వయంగా దువ్వాడే విలేకరుల సమావేశం నిర్వహించి మరీ వచ్చే ఎన్నికల్లో టెక్కలి నుంచి వైకాపా తరఫున వాణీ బరిలో ఉంటారని శుక్రవారం ప్రకటించడంతో కొన్నాళ్లుగా కుటుంబంలో నడుస్తున్న రాజకీయ పంచాయతీకి తెరపడినట్లయింది. వైకాపా అధికారంలోకి వచ్చాక జిల్లాలో దువ్వాడ తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రద రిస్తూ వచ్చారు. ఆయనను ఇన్ఛార్జ్ ప్రకటించి తిలక్‌కు కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పదవిని జగన్ కట్టబెట్టారు. సీఎంఓలోనూ దువ్వాడకు మంచి ప్రాధాన్యం, పలుకుబడి లభించింది. జిల్లాలో కూడా మంత్రులతో సంబంధంలేకుండా దువ్వాడ చెప్పిన పనులన్నీ అధికారులు చకచకా చేసిపెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టెక్క లిలో వైకాపా సత్తా చాటింది. ఆయ నకు మాత్రం ఎమ్మెల్సీ పదవి నజరానా కింద దక్కింది. అయితే కొన్ని బల హీనతలు, స్థానికంగా ఉండే ఓ మహిళ ఇటీవల చేస్తున్న ప్రచారం దువ్వాడ



కొంపముంచాయి. ఆ మహిళ చెప్పిన అధికారులకే పోస్టింగ్‌లలో కూడా దువ్వాడ పెద్దపీట వేస్తారన్న ప్రచారం జరిగింది. ఆ మహిళ వ్యవహారంతో కుటుంబంలో వివాదాలు ప్రారంభమయ్యాయి. సీఎంఓ అదనపు కార్యదర్శి ధనంజయరెడ్డిని వాణి కలిసి దువ్వాడ పై ఫిర్యాదు చేశారన్న ప్రచారం జరి గింది. కొన్ని పత్రికల్లో దీనిపై కథనాలు కూడా వచ్చాయి. అయితే భార్యాభర్తలిద్దరూ ప్రెస్మీట్ పెట్టి వాటిని ఖండించారు. ఇటీవల దువ్వాడ వ్యవహారశైలితో వాణి విసిగిపోయినట్టు సమా చారం. మరి కొన్ని ఆధారాలు కూడా ఆమె చేతికి చిక్కడంతో ఇవన్నీ సీఎం ముందు ఉంచారట. ప్రస్తుతం టెక్కలి వైకాపాలో అగమ్యగోచర పరిస్థితి, వర్గపోరు నెలకొంది. ఈ పరిస్థితుల్లో సరైన నిర్ణయం తీసుకోకుంటే మరోసారి అక్కడ పార్టీ ఓటమి తథ్యమని సీఎంకు అర్థమైంది. అందుకే వాణిని సమన్వయకర్తగా ప్రకటించి వచ్చే ఎన్నికల్లో ఆమెను బరిలో నిలపా లని నిర్ణయం తీసుకున్నారు. ఈ విష యాన్ని స్వయంగా దువ్వాడతోనే ప్రకటింపచేసి కుటుంబంలో విభేదాలున్నాయన్న ఆరోపణలకు చెక్ పెట్టాలని వైకాపా అధిష్టానం భావించింది. అందుకే శ్రీను శుక్రవారం టెక్కలి వైకాపా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వ హించి వచ్చే ఎన్నికల్లో వాణి పోటీ చేస్తారని, ఆమెకు మద్దతివ్వాలని చెప్పుకొచ్చారుఎన్నికలకు ఏడాది సమయం ఉం డగానే ఇటీవల సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టుకు శంకుస్థాపన చేసిన సమ యంలో నిర్వహించిన బహిరంగసభలో దువ్వాడ శ్రీనివాస్ ను వచ్చే ఎన్నికల్లో టెక్కలి నుంచి పార్టీ తరఫున పోటీలో నిలపనున్నట్లు జగన్ ప్రక టించారు. దువ్వాడే అభ్యర్థి అని, కేడర్ అంతా ఆయనకు సహకరించి గెలిపించాలని సూచిం చారు. ఇప్పుడు వాణీ అభ్యర్థిత్వాన్ని కూడా సీఎం అన్యమనస్కంగానే అంగీకరించినట్టు తెలుస్తోంది. దువ్వాడను తప్పించడం ఇష్టం లేక పోయినా పార్టీ, కుటుంబ పరిస్థితులను బేరీజు వేసుకొని అధినేత ఈ నిర్ణయం తీసుకున్నారట. దువ్వాడకు ప్రజల్లో కాస్త మంచిపేరే ఉన్నా ఫోన్ ఎత్తకపోవడం, కార్యకర్తలకు అందు బాటులో లేకపోవడం ఆయనకు మైనస్. ఇప్పుడు వాణీ హయాం ప్రారంభమైంది కాబట్టి ఆమె ఏవిధంగా ముందుకువెళ్లి టీడీపీని ఢీకొంటారన్నదే పెద్ద ప్రశ్న. బాహుబలి లాంటి అచ్చెన్నను టెక్కలిలో నిలువరించడం అంత ఆషామాషీ వ్యవహారం కాదు. తనను పోటీ నుంచి తప్పించారన్న అక్కసు దువ్వాడకు లోలోపల ఉండవచ్చు. ఆయన ఏ మేరకు పనిచేస్తారన్నది కూడా ప్రశ్నార్థకమేనంటుఇదే సమయంలో.. వాణి కూడా కీలక ప్రకటన చేశారు. టెక్కలిలో ఎమ్మెల్యేగా శ్రీనివాస్ పోటీ చేస్తే.. తామంతా కష్టపడి గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఇదంతా జరుగుతున్న సమయంలోనే.. దువ్వాడ దంపతులు సీఎం జగన్‌ను కలిశారు. ఈ భేటీ తర్వాత.. దువ్వాడ వాణి టెక్కలి బరిలోకి దిగబోతోందని శ్రీనివాస్ ప్రకటించారు.

# బలమైన సీట్లపై జనసేనాని గురి

**విజయవాడ :**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ .. రెండు రోజుల నుంచి మంగళగిరి పార్టీ ఆఫీసులో ఉన్నారు. జనసేన పార్టీ ఆఫీసులో నూతన భవనం ప్రారంభోత్సవం చేశారు. గురువారం నుంచి పార్టీ కార్యాలయంలోనే ఉన్న ఆయన పార్టీ కీలక నేతలతో పెద్దగా మాట్లాడటం లేదు. కానీ కొన్ని సర్వే సంస్థల ప్రతినిధులతో సమావేశం అయినట్లుగ జనసేన వర్గాలు చెబుతున్నాయి. తెలుగుదేశం పార్టీతో పొత్తు ఖాయమని పవన్ ఇప్పటికే ప్రకటించారు. అధికారికంగా రెండు పార్టీలు ఇంకా పొత్తులపై కలసికట్టుగా ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ పవన్ కల్యాణ్ మాత్రం.. కలసి పోటీ చేసి వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించాల నుకుంటున్నారు. బలం ఉన్న చోట్లనే పోటీ చేస్తామని ఇప్పటికే ప్రకటించారు. జనసేనకు ఏ ఏ స్థానాల్లో బలం ఉందో తేల్చుకునేందుకు ఆయన కొన్ని సర్వే సంస్థలకు బాధ్యతలు అప్పగించినట్లుగా తెలుస్తోంది. ఖచ్చితంగా పోటీ చేసే అన్ని స్థానాల్లో గెలిచేందుకు పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. జనసేనకు గత ఎన్నికల్లో వచ్చిన ఓట్లు.. స్థానిక ఎన్నికల్లో వచ్చిన ఓట్లు.. తాజాగా సర్వేల్లో వస్తున్న ఫలితాలను బట్టి.. తెలుగుదేశం పార్టీ దగ్గర సీట్ల కోసం ప్రతిపాదనలు పెట్టనున్నట్లుగా చెబుతున్నారు. సర్వే సంస్థలు ఏం చెప్పాయన్నదానిపైనా స్పష్టత లేదు. సర్వేలు నిజాయితీగా ఉండాలని.. బలాన్ని బట్టే జనసేన పార్టీ పోటీ చేస్తుందని జనసేన వర్గాలకు పవన్ స్పష్టం చేస్తున్నారు. పవన్ కల్యాణ్ ఈ సారి ఎక్కడి నుంచి పోటీ చేయబోతున్నార న్నదానిపైనా స్పష్టత లేదు. గత



ఎన్నికల్లో భీమవరం, గాజువాక నుంచి పోటీ చేశారు. రెండు స్థానాల్లో పోటీ చేయడం వల్ల అక్కడ గెలుస్తారులే అని భీమవరం వాసులు.. భీమవరంలో గెలుస్తారులే అని గాజువాక వాసులు అనుకుని ఓటింగ్ తగ్గించడంతో ఆయన రెండు చోట్ల రెండో స్థానానికే పరిమితం అయ్యారు. తెలుగుదేశం పార్టీ తపున కూడా ఆ రెండు చోట్ల అభ్యర్థులు భారీగా ఓట్లు సాధించారు. ఈ క్రమంలో రెండూ పొత్తులతో పోటీ చేస్తే.. ఎక్కడ పోటీ చేసినా పవన్ కు భారీ మెజార్టీ వస్తుందన్న అంచనాలు ఉన్నాయి. అయితే అదే చోట నుంచి పోటీ చేస్తారా లేకపోతే.. మారుతారా అ?నది తేలాల్సి ఉంది. పొత్తులు, పోటీ చేసే సీట్ల విషయంలో పార్టీ నేతలతో చర్చించేందుకు పవన్ కల్యాణ్ ఇష్టపడటం లేదని చెబుతున్నారు. ఆ విషయాలను తనకు వదిలేయాలని చెబుతు న్నారు. తన నిర్ణయాన్ని శిరసావహించేవారే పార్టీ నేతలని.. వ్యతిరేకించేవారిని పట్టించు కోనని ఆయన చెబుతున్నారు. జనసేన పార్టీని వచ్చే ఎన్నికల్లో బలమైన పార్టీగా.. అసెంబ్లీలో కీలక స్థానంలో ఉండేలా చూసుకోవాలని పవన్ కల్యాణ్ పట్టుదలగా ఉన్నారు.

# అడుగంటిన భూగర్భ జలాలు

**కర్నూలు:**

సర్పంచులతో కలిసి పని చేసి గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన అధికారులు రాజకీయ నాయకుల కనుసన్నల్లో మసలుతున్నారు. ప్రతి పనికి డబ్బులు వసూలు చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. వీరి ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి జాడలు కన్పించడం లేదు. ఒకవేళ ప్రశ్నిస్తే వారిపై దాడులు చేసేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. గ్రామాల్లో ఐదారు నెలలుగా డ్రెయినేజీ మురుగునీరు నిల్వ ఉన్నా పట్టించుకునే నాథుడు లేడుఉమ్మడి కర్నూలు జిల్లాలో 14 నియోజకవర్గాల్లో, 57 మండలాలు, 921 రెవెన్యూ గ్రామాలు, 993 పంచాయతీలున్నాయి. 40.52 లక్షల జనాభా, 9.06 లక్షల హెక్టార్ల సాగు భూమి ఉంది. ఉమ్మడి జిల్లాలో ఉండే గ్రామ పంచాయతీలు సర్పంచులు, అధికారుల పుణ్యమానీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. కొత్తపల్లి మండలంలోని పెద్ద గుమ్మడాపురం, గువ్వలకుంట్ల, ఎర్రమఠం, ముసలిమడుగు, సిద్దేశ్వరం, కపిలేశ్వరం, మాడుగుల, జానాల గూడెం, బలపాల తిప్ప, కొక్కెరంచ, జడ్డువారి పల్లె వంటి దాదాపు 20 గ్రామాల్లో నీటి ఎద్దడి నెలకొంది. ఆళ్లగడ్డ, చాగలమర్రి, శిరివెళ్ల, రుద్రవరం, నందికొట్కూరు, పాములపాడు, మిడ్తూరు వంటి మండలాల్లోని అనేక గ్రామాల్లో నీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.కర్నూలు జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో మరీ దయనీయ పరిస్థితులు దాపురించాయి. నీటి కోసం యుద్ధాలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. పశ్చిమ ప్రాంతాలైన కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం, కోడుమూరు, పత్తికొండ, పాణ్యం నియోజకవర్గాల



పరిధిలో 721 గ్రామాలు ఉన్నాయి. 2011 గణాంకాల ప్రకారం గ్రామీణ జనాభా 16.55 లక్షలు ఉన్నారు. తాజాగా 17.50 లక్షలు దాటి ఉంటుందని అంచనా. ఇక్కడ 32 సమగ్ర రక్షిత మంచినీటి పథకాలు (సీపీడబ్ల్యూఎస్) ఉన్నాయి. వీటి నిర్వహణ కోసం ఏటేటా రూ.41.63 కోట్లు ఖర్చు చేస్తున్నారు. 229 గ్రామాలకు శుద్ధి చేసిన స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామని ఇంజనీర్లు పేర్కొంటున్నారు. మరో 492 గ్రామాల్లో పీడబ్ల్యూసీ పథకాలు, చేతి బోర్ల ద్వారా తాగునీరు అందిస్తున్నారు. రాబోయే వేసవిలో 107 గ్రామాల్లో తీవ్ర నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉందని ఇంజనీర్లు గుర్తించారు.జలాలు అడుగంటి 106 బోర్లు మరమ్మతు చేయాల్సి ఉంటుంది. 91 బోర్లు ఫ్లషింగ్ చేయాలి. వేసవిలో నీటి ఎద్దడి నివారణ కోసం వివిధ పనులకు రూ.8.08 కోట్లు అవసరం కానున్నాయని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు ప్రతిపాదనలు పంపారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిపై, ఎంపీలపై ఒత్తిడి తెచ్చి నిధులు రాబట్టేలా చూడాలని, లేకుంటే నీటి సమస్య మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఘాట్ రోడ్డులో కాంక్రీట్ వాల్

**తిరుమల:**

ఘాట్ రోడ్ లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి. తిరుమల - తిరుపతి ఘాట్ రోడ్డులో బుధవారం జరిగిన బస్సు ప్రమాదంపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. డౌన్ ఘాట్ రోడ్డులో కూడా కాంక్రీట్ తో రీటైనింగ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఘాట్ రోడ్డు లో బస్సు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని గురువారం వైవీ సుబ్బారెడ్డి పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరు, ఇందుకు దారి తీసిన కారణాలు ఏమై ఉండొచ్చు అనే అంశాలపై ఆయన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... బస్సులో సాంకేతిక ఇబ్బందు లేమీ లేవని ఓలెక్ట్రా సంస్థ ప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు సమాచారం ఇచ్చారన్నారు. అతి వేగం లేదా డ్రైవర్ నిర్లక్ష్యం ప్రమాదానికి కారణమై ఉండొచ్చని పేర్కొన్నారు. దీని పై విచారణ జరపాలని అధికారులను ఆదేశించామని చెప్పారు. శ్రీ వేంకటేశ్వర స్వామి దయ వల్ల బస్సులోని ప్రయాణీకులెవరికీ పెద్ద గాయాలు కాలేదన్నారు. తిరుమలకు వచ్చిన భక్తులను క్షేమంగా తిరుపతికి చేర్చడానికి టీటీడీ అన్ని భద్రతా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఇలాంటి ప్రమాదాలు మరోసారి జరగకుండా చర్యలు తీసుకోవాలని.. అవసరమైతే విద్యుత్ బస్సుల డ్రైవర్లకు మరోసారి శిక్షణ ఇప్పించాలని చైర్మన్ సూచించారు. టీటీడీ ఛైర్మన్ తో పాటు సివిఎస్వో నరసింహ కిషోర్, రవాణా విభాగం జిఎం శేషారెడ్డి, ఆర్టీసీ ఆర్ ఎం చెంగల్ రెడ్డి, ఓలెక్ట్రా విద్యుత్ బస్సుల తయారీ సంస్థ ప్రతినిధులు ఉన్నారు. తిరుమల ఘాట్ రోడ్డులో బస్సు ప్రమాదం జరిగింది. తిరుమల నుంచి తిరుపతికి భక్తులతో వెళ్తోన్న ఎలక్ట్రిక్ బస్సు బుధవారం మధ్యాహ్నం బోల్తా పడింది. తిరుమల నుంచి వస్తుండగా మొదటి ఘాట్ రోడ్డులోని 29, 30 మలుపు వద్దకు రాగానే డివైడర్ ను ఢీకొట్టిన బస్సు పక్కకు బోల్తా పడింది. ప్రమాద సమయంలో బస్సులో 45 మంది ప్రయాణిస్తున్నారు. ఈ ఘటన జరిగిన సమయంలో విధులు ముగించుకొని అదే మార్గంలో వెళ్తోన్న ఎస్పీఎఫ్ సిబ్బంది బస్సు ప్రమాదాన్ని గమనించి వెంటనే సహాయ చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గురైన బస్సు అద్దాలను ధ్వంసం చేసి బస్సులోని భక్తులను కాపాడారు. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్, సహా ఐదుగురు భక్తులు స్వల్పంగా గాయపడ్డారు. గాయపడిన వారిని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# ఎన్టీఆర్ శతజయంతి క్యాలెండర్ అవిష్కరణ

**కాకినాడ**

ఎన్టీఆర్ శతజయంతి క్యాలెండర్ ఆవిష్కరణ రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ అడబాల ట్రస్ట్ కార్యాలయంలో ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకుని క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ వీరాభిమాని తురగా సూర్యారావు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు గొప్ప నటుడే గాక ప్రజా నాయకు డని అన్నారు. తెలుగు జాతికి, తెలుగు భాషకు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహానేత ఎన్టీ రామారావు అని అన్నారు. తెలుగు చలనచిత్ర రంగంలో సాటిలేని కథానాయకుడిగా అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో పెకలించి ముఖ్యమంత్రిగా పలు సంక్షేమ పథకాలను



అమలుపరిచిన గొప్ప నేత అని అన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కు, బలహీన వర్గాలకు శాశ్వత గృహ నిర్మాణ పథకం కింద లక్షలాది గృహాలు నిర్మాణం వంటి పలు సంక్షేమ పథకాలను అమలుపరిచిన బహుముఖ ప్రజ్ఞాశాలి ఎన్టీ రామారావు అని సూర్యారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, మాణిక్ రెడ్డి సత్యనారాయణ, శిరీష, రేలంగి బాపిరాజు, అడబాల సత్యనారాయణ ,సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాల్లో ప్లాస్టిక్ రైస్

**మెదక్ :**

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం రాజిపేటలో కొద్దిరోజుల క్రితం ఓ రేషన్ షాప్ డీలర్ బియ్యం సరఫరా చేశారు. ఆ రేషన్ బియ్యం వెరైటీగా ఉండటంతో గ్రామస్తులు కంగారు పడిపో యారు. రేషన్ బియ్యంలోని వెరైటీ గింజలను వేరు చేసి.. నీటిలో నానబెట్టటంతో మెత్తగా పిండిపిండిగా మారాయి. ప్లాస్టిక్ ముద్దలా తయారవటంతో గ్రామస్తులు ఆందోళన చెందారు. ప్లాస్టిక్ బియ్యం తిని బతకాలా చావాలా అంటూ మండిపడ్డారు. గత కొన్నిరోజులుగా ఇదే బియ్యం పిల్లలకు వండిపెడుతున్నామని చెప్పిన గ్రామస్తులు.. ఇలాంటివి తింటే ఆరోగ్య పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. అయితే.. మెదక్ జిల్లాలోని ప్లాస్టిక్ బియ్యం ప్రచారంతో అధికారులు అలెర్ట్ అయ్యారు. దానిపై మండల అధికారులతో పాటు. . రేషన్ షాపు డీలర్‌ను ఆరా తీశారు.ఆపై.. కౌడిపల్లి మండలం రాజిపేట గ్రామంలో కలకలం రేపిన ప్లాస్టిక్ బియ్యం వ్యవహారంపై అధికారులు క్లారిటీ ఇచ్చారు. అవి ప్లాస్టిక్ రైస్ కాదని.. ఫోర్టిఫైడ్ రైస్ అని తేల్చారు. చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించే క్రమంలో.. అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాల్సిన ఫోర్టిఫైడ్ రైస్‌ను రేషన్ డీలర్ పొరపాటున ప్రజలకు సరఫరా చేశారని తెలిపారు. అవి తినటం వల్ల ఎలాంటి ఇబ్బందులుండవని చెప్పారు. వాస్తవానికి.. పేదలకు పోషకాలు అందేలా కొన్నాళ్లుగా రేషన్?లో ఫోర్టిఫైడ్ రైస్ పంపిణీ చేస్తోంది కేంద్రం. పైలెట్? ప్రాజెక్ట్ కింద పలు జిల్లాలను ఎంపిక చేసింది.అయితే.. ఫోర్టిఫైడ్ రైస్‌పై ప్రజలకు అవగాహన లేక వాటిని తినటం మానేస్తున్నారు. మరికొందరు.. ప్లాస్టిక్ బియ్యమంటూ కంగారుపడిపోతున్నారు. రేషన్ బియ్యంలో ఫోర్టిఫైడ్? రైస్ గింజలు తేలికగా వేరే రంగులో ఉండడం, అన్నం ముద్దగా అవుతుండటంతో అవి ప్లాస్టిక్ బియ్యవ ంనుకొని వండుకోవడానికి వెనకాడుతున్నారు. కానీ.. ఫోర్టిఫైడ్ రైస్‌లో విరివిగా పౌష్టికాలు ఉంటాయని చెప్తున్నారు అధికారులు. మొత్తంగా.. కేంద్రం సప్లై చేస్తున్న ఫోర్టిఫైడ్ ?రైస్ గురించి, వాటిలోని పోషక విలువల గురించి ప్రజలకు అవగాహన లేకపోవడం ఇబ్బందిగా మారుతోంది.

## ఐకెపి వద్ద రైతు మృతి

**కరీంనగర్**



తిమ్మాపూర్ మండలం వచ్చునూర్ గ్రామంలోని ఐకెపి వద్ద ట్రాక్టర్ మీద నుంచి వెళ్లి ఓ రైతు మృతి చెందాడు. సర్పంచ్ ఉమారాణి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఉప్పులేటి మొండయ్య (60) ఐకెపి వద్దకు రెండు రోజుల క్రితం తన ధాన్యాన్ని తీసుకొని వచ్చాడు. శనివారం వేకువ జామున 3'గంటలకు వడ్లను తూకం వేశారు. ఉదయం లోడింగ్ చేస్తాననడంతో మొండయ్య ఐకేపీ వద్ద తాడిపత్రి కప్పుకుని నిద్రపోయాడు. ఈ క్రమంలో ఐకెపి నుంచి వడ్ల లోడుతో రైస్ మిల్ కు వెళ్లేందుకు ట్రాక్టర్ డ్రైవర్ వాహనం తీస్తుండగా మొండయ్యను గమనించకుండా అతని మీద నుంచి ఎక్కించాడు. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ఎల్ఎండీ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకుంటున్నారు.

## కాలువలో లారీ-ముగ్గురు మృతి

**బాపట్ల**



బాపట్ల జిల్లా రేపల్లె మండలం రావి అనంతవరం వద్ద కాలువలోకి అదుపు తప్పిన లారీ దూసుకెళ్లింది. ఘటనలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందింది. ,ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మాచర్ల నుంచి నాపరాల్లలోడుతో రేపల్లె వెళ్తుండగా ఘటన జరిగింది.

## విద్యుత్ శాఖ అధికారులు అలసత్వం..వ్యక్తి మృతి

**ఏలూరు**

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఒక ప్రాణాన్ని బలి తీసుకుంది. చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలోని పామాయిల్ తోటకు నీరు పెడుతూ కరెంట్ వైర్లను తాకడంతో వ్యవసాయ కూలీ కొమ్ము బాబురావు షాక్ కు గురై మృత్యువాత పడ్డాడు. క్రిందకు వేలాడుతున్న హైటెన్షన్ తీగలను సరిచెయ్యాలని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు రైతులు ఫిర్యాదు చేసారు. అయినా సమస్య అలాగే వుండిపోయింది. అధికారుల అలసత్వంకు బాబురావు మృతి చెందడంతో కుటుంబ పెద్దను కోల్పోయి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## రేణుక సిమెంట్ భూనిర్వాసితుల ఆందోళన

**అదిలాబాద్**

అదిలాబాద్ రూరల్ మండలంలో రేణుక సిమెంట్ భూనిర్వాసితులు ఆందోళనకు దిగారు. మా భూములు మాకు తిరిగి ఇచ్చేయాలంటూ నిరసనకు దిగారు. బీజేపీ నేత సుహాసిని రెడ్డి ఆద్వర్యంలో ఎడ్ల బండ్ల తో ప్యాక్టరీ భూముల వరకు ర్యాలీ నిర్వహించారు. జీవో నెంబర్ 40 ప్రకారం మూడు ఏళ్ల లో ప్యాక్టరీ నిర్మాణం పూర్తి చేసి, నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉన్నా ఇప్పటివరకు పరిశ్రమ పనులు ప్రారంభించలేదని ఆందోళన చేసారు. భూనిర్వాసితుల ర్యాలీ ని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసారు. ఆదివాసీ భూ నిర్వాసితులకు పోలీసులకు మద్య తోపులాట జరిగింది. పురుగుల మందు డబ్బాలతో భూ నిర్వాసితుల ఆందోళన చేయడంతో పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది.

## ఎయిర్ పోర్టులో విదేశీ కరెన్సీ స్వాధీనం

**రంగారెడ్డి**



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎయిర్పోర్టులో విదేశీ కరెన్సీని పట్టివేసారు. హైదరాబాద్ నుండి షార్జా వెళుతున్న జీన్ అల్నేసా అనే మహిళా ప్రయాణికురాల వద్ద నుండి 44.480 లక్షల విదేశీ కరెన్సీ ని సీఐఎస్ఎఫ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలు అరబ్ దేశస్థురాలుగా గుర్తించారు. కరెన్సీని, నిందితురాలిని కస్టమ్స్ అధికారులకు అప్పగించారు. ఆమె హ్యాండ్ బ్యాగేజీలో విదేశీ కరెన్సీ ని ఎయిర్పోర్ట్ భద్రత సిబ్బంది గుర్తించారు.

## వన్ ర్యాంక్ వన్ పెన్షన్ ' అందరికి వర్తింప జేయాలి

**హైదరాబాద్**

;సైన్యం లో ప్రవేశ పెట్టిన 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్ ' 2టేబుల్ ను రక్షామంత్రాలయం 20.1.2023.లోజారీ చేశారు.అందులో సిపాయి,నాయక్,హవల్దార్ స్థాయి రాంకులకు మిలిటరీ సర్వీస్ పే అధికారులకు చాలావ్యత్యాసం వున్నది.వారికి పెంచిన విధంగా ఇతర రాంకులకు అదే పెరుగుదల వర్తింప చేయాలని ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వుజ్జని రవీందర్ రావుమరియు యాదాద్రి భువనగిరి అధ్యక్షులు దొంతరబోయిన దైవాధీనం కోరారు. ఈ మేరకు రక్షా మంత్రాలయాన్ని అభ్యర్థిస్తూ రాజ్యసభలో ప్రజెంటు చేయాలని రాజ్యసభ సభ్యులు ఆర్. క్రిష్ణయ్యను కలిసి వినతి పత్రం సమర్పించారు.

# పోలవరం పనుల్లో కదలిక...

**ఏలూరు:**

పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనా వ్యయాన్ని ఆమోదించే ప్రక్రియలో ముందడుగు పడింది. ప్రాజెక్టు తొలిదశ పూర్తికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.16,952.07 కోట్లతో పంపిన సవరించిన అంచనా వ్యయ ప్రతిపాదనను మదింపు చేసి.. త్వరితగతిన నివేదిక అధికారులను కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యదర్శి పంకజ్‌కుమార్ ఆదేశించారు. కేంద్ర మంత్రిమండలి ఆమోదముద్ర వేస్తే నిధుల విడుదలకు మార్గం సుగమమవుతుందని చెప్పారు. నిధుల సమస్యను పరిష్కరించడం ద్వారా పోలవరం ప్రాజెక్టును గడువులోగా పూర్తిచేయడానికి అవకాశం ఉంటుందన్నారు.పోలవరం ప్రాజెక్టు తొలిదశ సవరించిన అంచనా వ్యయ ప్రతిపాదనపై గురువారం ఢిల్లీలో కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యాలయంలో పీపీఏ సీఈఓ శివ్‌నందన్‌కుమార్, సభ్య కార్యదర్శి రఘురాం, సీడబ్ల్యూసీ చైర్మన్ కుస్వీందర్‌సింగ్ వోరా, సీడబ్ల్యూసీ వాటర్ ప్లానింగ్, ప్రాజెక్ట?స్ విభాగం సభ్యులు నవీన్‌కుమార్ తదితరులతో ఆ శాఖ కార్యదర్శి పంకజ్‌కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత ప్రాజెక్టు పనుల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పీపీఏ సీఈఓ శివ్‌నందన్‌కుమార్ వివరించారు. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లు, స్పిల్ వే, స్పిల్ ఛానల్‌ను పూర్తిచేసి.. గోదావరి ప్రవాహాన్ని 2021, జూన్ 11న స్పిల్ వే మీదుగా ఏపీ ప్రభుత్వం మళ్లించిం



దన్నారు. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల మధ్య ప్రధాన డ్యామ్ నిర్మాణ ప్రాంతంలో గోదావరి వరదల ఉధృతికి ఇసుక తిన్నెలు కో తకు గురై ఏర్పడిన అగాధాలను పూడ్చివేసి, యథాస్థితికి తెచ్చే పనులు ప్రారంభమయ్యాయని.. వరదలు వచ్చేలోగా ఆ పనులు పూర్తిచేసే దిశగా చర్యలు చేపట్టారని వివరించారు.తర్వాత ప్రధాన డ్యామ్ గ్యాప్2లో డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్న చోట్ల సమాంతరంగా కొత్తగా డయాఫ్రమ్ వాల్ నిర్మించే పనులు ప్రారంభిస్తారని.. వాటికి సమాంతరంగా గ్యాప్‌లో ప్రధా న డ్యామ్ పనులు చేపడ తారని చెప్పారు. షె డ్యూలు ప్రకారం ప్రభుత్వం ప్రాజెక్టు పనులు చేస్తోంద న్నారు. 41.15 మీటర్ల కాంటూర్ పరిధిలోని నిర్వాసితులకు పునరావాసం కల్పిం చే ప నులను కూడా వేగవంతం చేసిందన్నారు. నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం ప్రాజెక్టు పనులు జరుగుతుం డటంపై పంకజ్‌కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు తొలిదశ పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం పంపిన సవరించిన అంచనా వ్యయ ప్రతిపాదనను సమగ్రంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని పీపీఏ, సీడబ్ల్యూసీ అధికారులను కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యదర్శి పంకజ్‌కుమార్ ఆదేశించారు. ప్రధానంగా 41.15 మీటర్ల కాంటూర్ పరిధిలో ముంపునకు గురయ్యే గ్రామాల సంఖ్యను పక్కాగా తేల్చి.. ఆ గ్రామాల్లో నిర్వాసితులకు పునరావాసం కల్పిం చడం, భూసేకరణకు ఎంత నిధులు అవసరమో తేల్చాలని దిశానిర్దేశం చేశారు.ప్రధాన డ్యామ్, కుడి, ఎడమ కాలువలు.. తొలిదశలో ఆయకట్టుకు నీళ్లందించడానికి చేపట్టాల్సిన డిస్ట్రిబ్యూటరీలకు ఎంత వ్యయం అవసరమో తేల్చాలని సూచిం చారు. భూసేకరణ, నిర్వాసితులకు పునరావాసం కల్పిం చడం.. ప్రధాన డ్యామ్, కాలువల పనులకు అయ్యే వ్యయాన్ని విడివిడిగా లెక్కించి, త్వరగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీనిపై సీడబ్ల్యూసీ చైర్మన్ వోరా పీపీఏ సీఈఓ శివ్‌నందన్‌కుమార్‌లు స్పందిస్తూ.. సవరించిన అంచనా వ్యయాన్ని తేల్చి, నివేదిక ఇస్తామన్నారు.

# యోగా మన జ్ఞానం, సంపద, జీవన విధానం

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్**

యోగా మన జ్ఞానం, సంపద, జీవన విధానమన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. జూన్ 21న జరిగే ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో 25 రోజుల యోగా డే కౌంట్ డౌన్ కార్యక్రమంలో కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అలాగే తెలంగాణ గవర్నర్ తమిళిసై, కేంద్ర ఆయుష్, ఓడరేవుల, షిప్పింగ్ అండ్ జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్, కార్మిక- ఉపాధి పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ గారు, కేంద్ర ఆయుష్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సహాయ మంత్రి ముంజపరా మహేంద్రభాయ్ కాళూభాయ్, సినీ, రాజకీయ ప్రముఖులు కార్యక్రమానికి హాజరయ్యారు. ఇలాంటి కార్యక్రమం హైదరాబాద్ లో జరగడం ఎంతో గర్వకారణమన్నారు కిషన్ రెడ్డి.

భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. యోగా మన దేశంలో వేల సంవత్సరాల క్రితం పుట్టిందన్న కిషన్ రెడ్డి.. దానిని ప్రధాని



మోదీ ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. జూన్ 21 యోగా దినోత్సవం రోజున అనేక దేశాల్లో ఉన్న వారు యోగా చేస్తారన్నారు. ఆ రోజు మన దేశంలోనూ ప్రతీ ఒక్కరూ యోగా చేయాలన్నారు. ఎవరి ఇంట్లో వారు.. ఎవరి గ్రామాల్లో వారు, ఎవరి బస్తీల్లో వారు యోగా చేయాలని పిలుపునిచ్చారు. ప్రకృతిని మనిషిని సంలీనం చేసి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే శాస్త్రీయమైన పక్రియకు సరైన గౌరవాన్నిస్తూ.. ప్రపంచ వ్యాప్తంగా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్న వేళ.. 100రోజులపాటు దేశవ్యాప్తంగా యోగా బ్రహ్మోత్సవాలు నిర్వహించుకుం టున్నామన్నారు. ఈ కార్యక్రమం మార్చి 13న ప్రారంభమైందన్న కిషన్ రెడ్డి.. ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో నగరాల్లో జరిగిందన్నారు. దానిలో భాగంగానే 100 రోజుల కౌంట్ డౌన్ కార్యక్రమంలో ఢిల్లీలో, 75 రోజుల కౌంట్ డౌన్ కార్యక్రమం అస్సాంలో, 50 రోజుల కౌంట్ డౌన్ కార్యక్రమం జైపూర్ లో నిర్వహించామన్నారు. ఇప్పుడు 25 రోజుల కౌంట్ డౌన్ కార్యక్రమం హైదరాబాద్ లో ఏర్పాటు చేశామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా యోగా సాధనను ప్రోత్సహించడంలో ఇది ఓ బెంచ్ మార్క్ గా నిలిచిపోనుందన్నారు. 25 రోజుల కౌంట్ డౌన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.

# పాస్‌పోర్ట్ స్లాట్ మార్పు దరఖాస్తుల వెల్లువ

**హైదరాబాద్ :**

పాస్‌పోర్ట్ స్లాట్ మార్పు కోసం దరఖాస్తుదారుల నుంచి పెద్దఎత్తున విజ్ఞప్తులు వస్తుండటంతో అన్నింటిని అమోదించలేమని పాస్‌పోర్ట్ కార్యాలయం స్పష్టం చేసింది. అత్యవసర కారణాలు ఉంటేనే స్లాట్ తేదీలను మారుస్తామని ప్రకటించింది. సహేతుకమైన కారణాలు ఉన్నదరఖాస్తులను మాత్రమే పాస్‌పోర్ట్ స్లాట్ మార్పుకు అనుమతిస్తామని హైదరాబాద్ రీజినల్ పాస్‌పోర్ట్ కార్యాలయం ప్రకటించింది. దరఖాస్తు దారులు తమ అభ్యర్థనలకు తగిన ఆధారాలను చూపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.దరఖాస్తుదారులు పాస్‌పోర్ట్ స్లాట్ మార్పు అభ్యర్థించేందుకు తగిన ఆధారాలుంటేనే పాస్‌పోర్టు అడ్వాన్స్ మెంట్‌కు అవకాశం కల్పించనున్నారు. విదేశాల్లో అత్యవసర వైద్యం, ఉద్యోగాలు, విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు మినహా మరే ఇతర కారణాలను అడ్వాన్స్ తేదీల కోసం చేసే వినతుల్లో పరిగణనలోకి తీసుకోమని అధికారులు స్పష్టం చేస్తున్నారు.అభ్యర్థులు తమ అభ్యర్థనతో పాటు సంబంధిత ధ్రువపత్రాలు చూపిస్తేనే స్లాట్ రీషెడ్యూల్‌కు అనుమతిస్తామని చెబుతున్నారు. విద్యార్థులైతే విశ్వ విద్యాలయాల్లో పొందిన అడ్మిషన్ పత్రాలు, వైద్య కారణాలపై వెళ్తున్నవారైతే వైద్యుల అపాయింట్‌మెంట్ ఆధారాలను చూపించాల్సి ఉంటుంది. కొత్త పాస్‌పోర్టులు, రెన్యూవల్, రీఇష్యూ, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ కోసం అనేక మంది రీజినల్ పాస్‌పోర్టు ఆర్పీవో కార్యాలయానికి వస్తున్నారు. ముందస్తు రెన్యూవల్‌కు అవకాశమున్నా చివరి నిమిషం వరకు ఆ పని చేయట్లేదు. విదేశాలకు వెళ్లే సమయంలోనే చాలామంది అధికారులు, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఉన్నత చదువుల కోసం వెళ్లే విద్యార్థులదీ ఇదే పరిస్థితి ఉంటోంది. ఉద్యోగం, ఉపాధి కోసం విదేశాలకు వెళ్లేవారు పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ కోసం చివరి నిమిషంలో కార్యాలయానికి వస్తున్నారు. ఇలాంటి కారణాలపై ప్రతిరోజు దాదాపు 50 మంది వరకు ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయానికి వస్తున్నారు. దీంతో సిబ్బందిపై పనిభారం పడుతోందని రీజినల్ పాస్‌పోర్టు కార్యాలయం తెలిపింది.పాస్‌పోర్ట్ రెన్యువల్‌తో పాటు కొత్త పాస్‌పోర్టుల జారీ కోసం నిర్దిష్ట కాల వ్యవధి ఉంటుందని, అప్పటికప్పుడు పాస్‌పోర్టుల జారీ సాధ్యపడదని వివరించారు. ప్రణాళిక ప్రకారం అభ్యర్థులు ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు.

## త్వరలోనే అందుబాటులోకి సావిత్రిబాయి పూలే మహిళ భవనం

**మంథని**

సావిత్రి బాయి పూలే మహిళా భవన నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని పెద్దపెల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు.శనివారం మంథని పట్టణంలోని 11వ వార్డులో నిర్మిస్తున్న సావిత్రి బాయి పూలే మహిళా భవన నిర్మాణ పనులను పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ ఈ భవన నిర్మాణానికి అదనంగా నిధులు మంజూరు చేయించామని త్వరలోనే భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. మహిళల అభ్యున్నతి కోసం తాము పాటుపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపల్లి కుమార్, కౌన్సిలర్ వీ.కే రవి,గుండా విజయ లక్ష్మి నాయకుడు పాపారావు లు పాల్గొన్నారు.

## చింతా మోహన్ నిరసన

**తిరుపతి**

కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ ఆధ్వర్యంలో టిటిడి పరిపాలన భవనం ముందు నిరసనకు దిగారు. టిటిడిలో పనిచేసే శాశ్వత ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. టిటిడిలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ఉద్యోగులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్లు ప్రకారం బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలి. టిటిడి మరియు అనుబంధ సంస్థల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు నెలకు రూ.20 వేలు చెల్లించాలి. పేదల కడుపు కొట్టమని వేదాలలో ఎక్కడా లేదు. టిటిడిలో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి ధారుణంగా ఉందని అన్నారు. ప్రొటోకాల్ భక్తుల మీద ఉన్న శ్రద్ధ టిటిడిలో పనిచేస్తున్న కార్మికుల మీద లేదు. ప్రజల హక్కులను టిటిడి ఉన్నతాధికారులు కాలరాస్తున్నారు. టిటిడిలో మానవ, రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన చేయవద్దు. ఎస్సీ , ఎస్టీ , ఓబీసీలను ఓ ఉన్నతాధికారి వేధిస్తున్నారు. కర పత్రాలు చదివే స్వేచ్ఛ కూడా ఉద్యోగులకు లేదా. ఆగస్టు 15 నాటికి తిరుపతి పరిసరాలలో టిటిడి ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. టిటిడి డబ్బులను పేదల అభ్యున్నతికి ఖర్చు చేయాలని డిమాండ్ చేసారు.

## యూనియన్ బ్యాంక్ లో అగ్ని ప్రమాదం

**రంగారెడ్డి**



రంగారెడ్డి జిల్లా గండిపేట లోని యూనియన్ బ్యాంక్ భవంతిలో అగ్ని ప్రమాదం జరిగింది. పై అంతస్తులో ఉన్న లాప్ టాప్ ప్యాకింగ్ కార్యాలయం లో ఒక్కసారిగా మంటలు అంటుకున్నారు. ఎగసి పడుతున్న మంటలను స్థానికులు చూసి పోలీసులకు, అగ్ని మాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది మంటలను ఆర్పివేసారు. యూనియన్ బ్యాంక్ కు వ్యాపించకుండా నార్సింగీ పోలీసులు జాగ్రత్త వహించారు. కార్యాలయం లో ఎవ్వరూ లేకపోవడం తో ప్రమాదం తప్పింది. షాట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరిగింది.

## గోల్డెన్ టెంపుల్ అమ్మవారిని దర్శించుకున్న దుబాయ్ రాజు భార్య

**చెన్నై**



దుబాయ్ రాజు గారి భార్య....అంటే ప్రపంచం లో ఉన్న ఒరిజినల్ ముస్లిం ల వారసురాలు, మహమ్మద్ ప్రవక్త వారసురాలు..... బురకా గురించి గొడవలు దౌర్జన్యాలు లేదు, మత మౌఢ్యం లేదు, ఇతర మతాల పై ద్వేషం లేదు.... బురఖా లేకుండా మన తమిళనాడు లోని శ్రీ మహాలక్ష్మి దేవి కొలువై ఉన్న గోల్డెన్ టెంపుల్ కి వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఎంతో స్వాంతన పొందానని, ఇక్కడనేదో పాజిటివ్ ఎనర్జీ ఉందని, అలానే మహా శివుని, హనుమాన్ ఇతర ముఖ్య దేవుళ్ళని దర్శించు కున్నానని చెబుతున్నారు.కాగా కొందరు ఇక్కడ పుట్టి, ఇక్కడ పెరిగి, ఇక్కడి తిండి తింటూ ఈ సంస్రృతి నీ, దేవుళ్ళని దూషిస్తూ శు నకానందం పొందటం విచారకరం.

## వ్యాపారులకు సైబర్ నేరాల అవగాహన

**మార్కాపురం**

ప్రకాశం జిల్లా మార్కాపురం పోలీస్ స్టేషన్ ఆవరణంలో డిఎస్పి రఘు వీరారెడ్డి అధ్యక్షతన సైబర్ నేరాల పై వ్యాపారస్తులందరికీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రోజురోజుకీ సైబర్ నేరాలు పెరుగుతున్నాయని వ్యాపారస్తులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు., ప్రతి ఒక్క షాపు నందు సీసీ కెమెరాలు బిగించుకోవాలని, తెలిపారు.మీ ఫోన్లో ఎటువంటి పరిస్థితుల్లో ఎవరికి ఇవ్వొద్దని, మీకు ఏమన్నా అనుమానం వస్తే మమ్మల్ని సంప్రదించమని, మోసగాళ్ల మాయలో పడొద్దు అని కోరారు. ఈ సమావేశంలో సిఐ భీమా నాయక్, పట్టణ ఎస్సై శశి కుమార్, రూలర్ ఎస్ఐ సుమన్ పట్టణ పోలీస్ సిబ్బంది మరియు వ్యాపారస్తులు పాల్గొన్నారు

# ఆదివాసీలు వర్సెస్ అటవీ శాఖ

**కర్నూలు:**

ఆదివాసీలపై అటవీశాఖ దురాగతానికి పాల్పడుతున్నది. చేయూత నందిచకపోగా, అటవీ ప్రాంతం నుంచి తరలించేందుకు కుట్రలు పన్నడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికే గిరిజన గూడాల్లో పర్యటించిన అధికారులు, సిబ్బంది పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. స్పందించాల్సిన ఐటీడీఏ అధికారులు కనీసం చొరవ చూపడం లేదు. ఈ నేపథ్యంలో అటవీశాఖ తీరును నిరసిస్తూ చెంచులు ఆత్మకూరు అటవీ డివిజన్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. నంద్యాల జిల్లాలోని నల్లమల అటవీ ప్రాంత పరిధిలోని శ్రీశైలం, ఆత్మకూరు, పాములపాడు, కొత్తపల్లి, నందికొట్కూరు, పగిడ్యాల, బండి ఆత్మకూరు, చాగలమర్రి, ఆళ్లగడ్డ, రుద్రవరం, వెలుగోడు, జూపాడుబంగ్లా, మహానంది మండలాల పరిధిలో 42 చెంచుల గూడాలు ఉన్నాయి.అందులో 8,160 మంది గిరిజనులు, 1682 జాబ్ కార్డులుండగా 3, 272 మంది ఉపాధి కూలీలు ఉన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎలాంటి ఉపాధి పనులకు నోచుకోవడం లేదు. అటవీ ఉత్పత్తుల పై ఆధారపడి కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. బ్రిటిష్ కాలంలో కేటాయించిన పొలాలను ఇప్పటకీ చూపలేదు. కొన్నిచోట్ల చూపినా కౌలుకిచ్చి ఆ పొలాలకు వారే కాపలాగా వెళ్తున్న దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. గూడేల్లో ఉపాధి పనులు చేపట్టేందుకు అటవీశాఖ అధికారులే అడ్డు చెబుతున్నారు.కొత్తపల్లె మండలంలోని చదరం పెంట, పాలెం చెరువు, ఎర్రకుంట చెంచు గూడేలకు చెందిన 40 కుటుంబాలకు రెండు, మూడెకరాల చొప్పున 15 ఏళ్ల క్రితం కలెక్టర్, ఐటీడీఏ పీఓ, తహసీల్దార్ చేతుల మీదుగా ఆర్ఓఎఫ్ఆర్ లో భాగంగా దాదాపు పట్టాలిచ్చారు. అప్పటి నుంచి భూములను సాగు చేసుకుంటున్నారు. అయితే, వివిధ రకాల కారణాలు చూపుతూ ఆ పొలాలను బలవంతంగా లాక్కునేందుకు కుట్రలు పన్నుతున్నారని గిరిజనులు ఆరోపిస్తున్నారు. అటవీ అధికారులు ఆ పొలాల్లో కాలువ తీసి ట్రెంచ్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. దిక్కుతోచని చెంచులు తమ భూములు తమకివ్వాలని కోరుతూ బుధవారం శ్రీశైలం నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని డీఎఫ్ఓ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. స్పందించిన కిందిస్థాయి అధికారులు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఐటీడీఏ అధికారులు చొరవ తీసుకుని చెంచులకు అండగా నిలవాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

# అప్పుల ఊబిలో రైతులు...

**గుంటూరు:**

నాగార్జున సాగర్? రైట్? బ్యాంక్‌లో నివాసం ఉండే రాములు అనే వ్యక్తికి మూడెకరాల పొలం ఉంది. కోవిడ్ సోకిన తర్వాత రాములు ఆరోగ్యం కుదుట పడలేదు. దీంతో వ్యవసాయం అటకెక్కింది. ఆయనకు ముగ్గురు సంతానం. ఇద్దరు ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేశాడు. పెద్దమ్మాయికి ఇద్దరు కుమార్తెలు. ఆడపిల్లలే పుట్టారని అల్లుడు వదిలేశాడు. మరో యువతితో వివాహేతర సంబంధం పెట్టుకొని వెళ్లిపోయాడు.రాములు కుమారుడు వ్యసనాలకు బానిసయ్యాడు. కుటుంబాన్ని పట్టించుకోవడం లేదు. గత్యంతరం లేని స్థితిలో పెద్ద కూతురు బిడ్డలను గుంటూరులోని చిన్నమ్మాయి, అల్లుడు దగ్గరకు చేర్చారు. బతుకుదెరువు కోసం రాములు దంపతులతోపాటు పెద్దమ్మాయిని తీసుకుని రెండు నెలల క్రితం గుంటూరు వచ్చేశారు. భార్యాభర్తలు రెస్టారెంట్‌లో పనికి కుదిరారు. పెద్దమ్మాయి ఓ వృద్ధ దంపతుల ఆలనాపాలనా చూసే పనిలో చేరింది. పొలం అమ్మి తనకు డబ్బు ఇవ్వాలని కొడుకు వేధిస్తున్నాడట.రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం చిన్నసన్నకారు రైతుల దుస్థితి దాదాపు ఇదే. ఆయా కుటుంబాల్లోని వారసులు ఇతర వ్యాపకాల్లో నిమగ్నమవడం లేదా కన్నవాళ్లను పట్టించుకోక పోవడం సాధారణమైపోయింది. పంటలు సాగు చేసే ఓపిక లేక నగరాలకు వలసబాట పడుతున్నారు. వ్యవసాయం లాభసాటిగా లేకపోవడం.. ప్రస్తుత జీవన వ్యయానికి తగ్గట్లు ఆదాయం రాకపోవడంతో బక్క రైతులు సాగు వదిలేస్తున్నారు. పొట్ట చేతబట్టుకొని నగరాలకు వలసబాట పడుతున్నారు. పది మందికి అన్నం పెట్టిన వారు నేడు కడుదయనీయ స్థితిలో ప్రాణాలు నిలుపుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు.ఇక కౌలు రైతులది మరో సమస్య. రాష్ట్రంలో సెంటు భూమి లేకుండా పూర్తిగా కౌలు సాగు మీదనే ఆధారపడిన కుటుంబాలు 18 లక్షలుంటాయి. అందులో మూడొంతులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలే ఉన్నాయి. ఈ ఏడాది అకాల వర్షాలతో ఖరీఫ్? పంటలు దెబ్బతిన్నాయి. కొద్దోగొప్పో పండినా అదంతా కౌలు, పెట్టుబడికే చాలదు. ప్రధానంగా రబీ పంటలే కీలకం. అకాలవర్షాలకు మొక్కజొన్న మొలకెత్తింది.ధాన్యం తడిసి రంగు మారింది. ఆరబెట్టిన మిర్చి వర్షార్పణమైంది. పసుపు కుళ్లిపోయింది. మామిడి పంట సైతం మంగు తెగులు సోకి ఎకరానికి ఐదారు టన్నుల దిగుబడి తగ్గిపోయింది. వచ్చిన పంట కూడా గాలివానలకు పంటకు రాకముందే రాలిపోయింది. ఇలా రబీలో సాగయిన విస్తీర్ణంలో 9 లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిని కౌలు రైతులను నిండా ముంచేసింది. మళ్లీ కౌలు చేపట్టే తాహతు లేక బతుకుదెరువు కోసం నగరాలకు వలసపోతున్నారు.మొత్తం పంటలసాగులో 75 శాతం కౌలు రైతులుంటే అందులో ఒక్క శాతం మందికి కూడా ప్రభుత్వ సాయం అందడం లేదు. కౌలుదారి చట్టంలోని లోపాల వల్ల కౌలు రైతులు (సీసీఆర్?సీ) గుర్తింపు కార్డులకు నోచుకోవడం లేదు. ఈ క్రాప్?లో కౌలు రైతుల పేర్లు నమోదు కావడం లేదు. ప్రభుత్వం అందించే రైతు భరోసా, ఇన్?పుట్? సబ్సిడీ, సున్నా వడ్డీ పంట రుణం, పంట నష్ట పరిహారంతో సహా ఏ ఒక్కటీ కౌలు రైతుల దరిచేరడం లేదు. వరుసగా మూడేళ్ల నుంచి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నా ప్రభుత్వం కళ్లుండీ చూడలేని కబోదిలా వ్యవహరిస్తోంది. వరుస నష్టాలతో పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయారు. గత్యంతరం లేక అర్బన్? ప్రాంతాల్లో కూలీలవుతున్నారు.ఎన్నో ప్రభుత్వాలను చూశాం. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ప్రతి అంశాన్ని రాజకీయ లబ్ది కోణంలో చూస్తున్నందునే కౌలు రైతులు అన్యాయమైపోతున్నారు. గ్రామాల్లో భూయజమానులను ప్రసన్నం చేసుకునేందుకు అధికార పార్టీ తపనపడుతోంది. అందుకే వ్యవసాయానికి ఇచ్చే అన్ని ప్రోత్సాహకాలను వాళ్లకే అందిస్తోంది. వాస్తవ కౌలు రైతులను విస్మరిస్తోంది. భూయజమానుల అనుమతితోనే గుర్తింపు కార్డులు ఇవ్వాలనే నిబంధన వల్ల కౌలు రైతులు దగా పడుతున్నారు. చివరకు పంట కూడా భూయజమానుల పేరు మీదనే అమ్ముకోవాల్సిన దుస్థితికి దిగజార్చారు. ఇప్పటికైనా ఈ దుర్మార్గాన్ని గుర్తించి కౌలు రైతులు ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పాలని కోరుతున్నారు.

# అక్రమ గుడిసెల తొలగింపు..ఉద్రిక్తత

**మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఇల్లందు రోడ్డు లోని ఆర్తీ గార్డెన్ వెనుక ఉన్న ప్రభుత్వ భూముల్లో పేదలు వేసుకున్న గుడిసెలను పోలీసు బలగాలతో రెవెన్యూ, మున్సిపల్ సిబ్బందితో తొలగించారు.
పట్టణంలోని గుమ్మునూరు లో సర్వే నెంబర్ 287/1 ప్రభుత్వ భూమి 50 ఎకరాల 30 గుంటలు ఉంది. ఇటీవల ఈ భూమిలో ఇంజనీరింగ్ కళాశాల భవన నిర్మాణం కోసం అధికారులు కేటాయించారు. ఇదే అదునుగా భావించిన చుట్టూ ప్రక్కల నుండి వచ్చి కొందరు గుడిసెలు వేసుకుని ఉంటున్నారు. తెల్లవారు జామున రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పోలీసుల ప్రొటెక్షన్ తో జేసీబీ లతో తొలగించారు. గుడిసెలు తొలగిస్తున్న అధికారులను అడ్డుకొని ఆందోళన చేస్తున్న గుడిసెవాసులను బలవంతంగా పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా ఎవరు గుడిసెలు వేయకూడదని, ఇల్లు లేని నిరుపేదలు అధికారులకు ఆర్జీ పెట్టుకోవాలని తహసీల్దార్ ఇమ్మాయిల్ తెలిపారు.

# రియల్ ధరలు తగ్గే అవకాశం..

**హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వం జీవో నెం.111ను రద్దు చేయడంపై పెద్ద దుమారమే రేగుతోంది. హైదరాబాద్ చుట్టపక్కల ప్రాంతాల అభివృద్ధికి జీవో 111 అడ్డుగా ఉంటుందని, అందుకే ఈ జీవోను ఎత్తివేస్తున్నట్లు కేబినెట్ భేటీలో నిర్ణయించారు. ఈ జీవో రద్దుతో హైదరాబాద్ కు అత్యంత చేరువలో ఉన్న భూములను వ్యవసాయేతర కార్యకలాపాలకు వినియోగించుకునేందుకు అనుమతిలేక ఇబ్బందిపడుతున్న గ్రామాల వారికి ఎంతో ఉపయోగం ఉంటుందని ప్రభుత్వం చెబుతోంది. హైదరాబాద్ కు తాగు నీరు అందించేందుకు నిజాం పాలకుల సమయంలో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లను నిర్మించారు. ఈ జలాశయాల? కలుషితం, కబ్జా కాకుండా కాపాడుకునేందుకు 1996లో అప్పటి ప్రభుత్వం జీవో 111 తీసుకొచ్చింది. ప్రస్తుతం హైదరాబాద్ తాగునీటి అవసరాలు గండిపేట్, హిమాయత్ సాగర్‌పై ఆధారపడి లేదని, కృష్ణా, గోదావరి జలాల ద్వారా నగర ప్రజల తాగునీటి అవసరాలు తీరుతున్నాయని భావించిన ప్రభుత్వం... 111 జీవోను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో నగర విస్తరణకు అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది. ఈ జీవో పరిధిలోని లక్షల ఎకరాలు అందుబాటులోకి వస్తే భూముల ధరలు తగ్గుతాయని నిపుణులు అంటున్నారు.జీవో 111 రద్దు రియల్ ఎస్టేట్ రంగంపై ప్రభావం చూపుతోందని కొందరు అభిప్రాయపడుతున్నారు. హైదరాబాద్ లో జీవో 50ని ప్రవేశపెట్టే సమయంలో నిర్మాణ సంస్థలతో ప్రభుత్వం పలుసార్లు చర్చించింది. అదేవిధంగా కూల్ రూఫ్ పాలసీ ప్రవేశపెట్టే సమయంలో నిర్మాణ సంఘాలతో చర్చించారు. వారి సలహాలు, సూచనలు తీసుకుని విధివిధానాలు రూపొందించారు. అయితే జీవో 111 రద్దు విషయంలో నిర్మాణ నిపుణులతో చర్చించలేదన్న విమర్శలు వస్తున్నాయి. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ను ప్రభావితం చేసే ఈ నిర్ణయంపై ప్రభుత్వం ఎటువంటి సూచనలు తీసుకోలేదని విమర్శలు వస్తున్నాయి. జీవో రద్దుపై ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని నిర్మాణ సంఘాలు అంటున్నాయి.గతంలో సుప్రీంకోర్టు సైతం 111 జీవోను సమర్థించింది. ఈ జీవో వ్యవహారం ప్రస్తుతం ఎన్‌జీటీ, హైకోర్టు పరిధిలో ఉంది. 2022 సెప్టెంబరులో 111 జీవోను ఎత్తివేయలేదని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చింది. జంట జలాశయాలకు మురుగునీరు రాకుండా చర్యల్ని తీసుకుంటామని చాలాసార్లు చెప్పారు. మాస్టర్ ప్లాన్ మార్పు చేసి 111 జీవోను అమలు చేస్తామని ఇన్నాళ్లు చెప్పిన ప్రభుత్వం.. సడెన్ గా జీవో రద్దు నిర్ణయాన్ని తీసుకుంది. 111 జీవో రద్దుకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదలైన తర్వాతే స్పందిస్తామని పలు నిర్మాణ సంఘాలు చెబుతున్నాయి. ఈ జీవో ఎత్తివేత రియల్ ఎస్టేట్ రంగానికి దెబ్బే అంటున్నారు.ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలు కాలుష్యం కాకుండా ఉండేందుకు ఉమ్మడి ఏపీలో 111 జీవో తీసుకొచ్చారు. ఆ జలాశయాల చుట్టూ 10 కిలోమీటర్ల పరిధిలో అన్ని రకాల నిర్మాణాలు నిషేధిస్తూ జీవో తెచ్చారు. అయితే ఈ జీవో కారణంగా ఆ ప్రాంతం అభివృద్ధి చెందడంలేదని ప్రభుత్వం వాదన. ఈ జీవో పరిధిలోకి వచ్చే 84 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అంటోంది. ప్రస్తుతం ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నీటి అవసరం హైదరాబాద్ నగరానికి పెద్దలేదని అంటోంది. అందుకే 84 గ్రామాలను అభివృద్ధి చేసే ఉద్దేశంతో, హైదరాబాద్ నగరాన్ని మరింత విస్తరించేందుకు జీవో 111 రద్దు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇకపై ఈ 84 గ్రామాల్లో ఎలాంటి ఆంక్షలు ఉండవని, హెచ్ఎండీఏకు సంబంధించిన నిబంధనలే వర్తిస్తాయని స్పష్టం చేసింది. అయితే ఈ జీవో రద్దుతో ఆక్రమణలు, కబ్జాలకు అవకాశం కల్పించినట్లు అవుతుందని దీంతో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ మనుగడే ప్రశ్నార్థకం అవుతోందని ప్రతి పక్షాలు, పర్యావరణ వేత్తలు ఆరోపిస్తున్నారు. జీవో రద్దు నిర్ణయంపై కోర్టులను ఆశ్రయి స్తామంటున్నారు.

# 2 వేలకే కాళేశ్వరం ట్రిప్

**కరీంనగర్ :**

కాళేశ్వరం ప్రాజెక్ట్ ను చూడాలని అనుకుంటున్నారా..? అయితే మీకు గుడ్ న్యూస్ చెప్పింది తెలంగాణ టూరిజం శాఖ. హైదరాబాద్ నుంచి వెళ్లేందుకు వీలుగా ప్రత్యేక ప్యాకేజీని తీసుకొచ్చింది. ఈ మేరకు ధరలతో పాటు టూర్ వివరాలను పేర్కొంది.సమ్మర్ వచ్చిందంటే చాలు... వేర్వురు సరికొత్త ప్రదేశాలకు వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంటారు పర్యాటకులు..! కొందరు సేద తీరే ప్రాంతాలను ఎంచుకుంటే... మరికొందరు అధ్యాత్మిక ప్రాంతాలకు వెళ్లాలని చూస్తారు. అయితే అలాంటి వారికి తెలంగాణ టూరిజం గుడ్ న్యూస్ చెప్పింది. హైదరాబాద్ నుంచి కాళేశ్వరం టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు పూర్తి వివరాలను ప్రకటించింది.ప్రతి శనివారం, ఆదివారం ఈ ప్యాకేజీని బుక్ చేసుకోవచ్చని టూరిజం శాఖ ప్రకటించింది . ఈ టూర్ ప్యాకేజీలో రామప్పలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం, మేడిగడ్డ బ్యారేజీ, కనేపల్లి పంప్ హౌజ్, కాళేశ్వర ఆలయంతదితర పర్యాటక ప్రాంతాలు సందర్శించవచ్చు.ప్రతి శనివారం, ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్ నుంచి 5 గంటలకు బస్సు బయలుదేరుతుంది. వరంగల్‌లోని హరిత కాకతీయ హోటల్‌కు 8 గంటలకు చేరుకుంటారు. బ్రేక్‌ఫాస్ట్ తర్వాత రామప్పలో రామలింగేశ్వర స్వామి ఆలయ దర్శనం ఉంటుంది. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ బ్యారేజీ , కనేపల్లి పంప్ హౌజ్ , సందర్శిస్తారు. అక్కడనుంచి సాయంత్రం 4 గంటలకు కాళేశ్వర ఆలయ దర్శనం ఉంటుంది. ఆ తర్వాత తిరుగు ప్రయాణం ఉంటుంది. రాత్రి 11 గంటలకు హైదరాబాద్ చేరుకోవటంతో ట్రిప్ ముగుస్తుంది.అతి తక్కువ ధరలోనే ఈ టూర్ ప్యాకేజీని అందిస్తోంది తెలంగాణ టూరిజం శాఖ. పెద్దలకు రూ.1850, పిల్లలు (5 నుంచి 12సంవత్సరాలు) రూ.1490 ధరగా నిర్ణయించారు. ఇక టూర్ ప్యాకేజీలో బస్సు టికెట్లు, దర్శనం, హోటల్‌లో వసతి, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ కవర్ అవుతాయి.ఎనీశ్రీశ్రీ ఈతీవవ: 1800-425-46464 ఈ నెంబర్ కి కాల్ చేసి వివరాలు కూడా తెలుసుకోవచ్చు.

# దళితుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన ఘనత దుద్దిళ్ళ కుటుంబానిది

**-శ్రీధర్ బాబు అన్ని వర్గాల కు చెందిన నాయకుడు**

**- మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**మంథని**



దళితుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన ఘనత దుద్దిళ్ళ కుటుంబానిదని, ఎమ్మెల్యే శ్రీధర్ బాబు కేవలం ఒక్క కులానికో, మతానికో చెందిన నాయకుడు కాదని అన్ని వర్గాల కు చెందిన నాయకుడని మంథని మండల అధ్యక్షులు సేగ్గం రాజేష్, మంథని మున్సిపల్ ఎస్సి సెల్ నాయకుడు పీక మల్లయ్య లు అన్నారు.శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సేగ్గం రాజేష్, మంథని మున్సిపల్ ఎస్సి సెల్ నాయకుడు పీక మల్లయ్య లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూనిన్న మంథని అంబేద్కర్ నగర్ లో పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు దళితుల పై దుద్దిళ్ళ కుటుంబంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూన్నామన్నారు. గతంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు తప్ప ఏ ఒక్క మాల,మాదిగలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదచేంజ్, ఇప్పటికైనా ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మా వాళ్ళకి ఇచ్చి చూపెట్టు అన్నారు. మంథని అంబేద్కర్ నగర్ లో ప్రతి ఒక్క కార్యక్రమానికి బ్రాహ్మణ పురోహితులే మా ఇండ్లలోకి వస్తారని అన్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో శ్రీధర్ బాబు ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు తప్ప ఏ ఒక్క మాల ,మాదిగలకు టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. మంథని శ్రీ పాద కాలనీలో దళితులకు భూమి ఇచ్చిన ఘనత శ్రీధర్ బాబు దేనని తెలిపారు.వరదల వల్ల అంబేద్కర్ నగర్ లో ఉండే ఇండ్లలోకి నీరు చేరి ఇండ్లు మొత్తం నీట మునిగి నిత్యవసరాలు లేని సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇంటికొక 25 కిలోల బియ్యం బస్తాను పంపిణీ చేసిందని, వరదల సమయంలో శ్రీధర్ బాబు తప్ప ఏ ఒక్క నాయకుడు ఇక్కడ కనిపియలేదని అన్నారు.కేవలం ఒక్క కులానికో, మతానికో చెందిన నాయకుడు కాదు శ్రీధర్ బాబు అన్ని వర్గాల కు చెందిన నాయకుడు శ్రీధర్ బాబు అని పేర్కొన్నారు. అంబేద్కర్ నగర్లో శుభకార్యాలకు బ్రాహ్మణులు వస్తలేరని చెప్పిన పుట్ట మధు అది అవాస్తమని వారి వృత్తి పరంగా ఎవరు పిలిస్తే వారి ఇండ్లలోకి వెళ్తారని శ్రీధర్ బాబు గారిపై చౌక బారు విమర్శలు చెస్తే ప్రజలు ఎవరు నమ్మరని తెలిపారు.దళిత గోవిందం పేరుతో 2007లో కర్ణాకర్ రెడ్డి దళితవాడలో తిప్పితే మరి 2014 నుండి 2023 వరకు ఎమ్మెల్యేగా, జిల్లా పరిషత్ చైర్మన్ గా ప్రభుత్వంలో ఉన్నావు కదా మరి నువ్వేం చేశావు అని ప్రశ్నించారు.మొన్న మీరు పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మా అంబేద్కర్ కాలనీలో ఒక్కరికైనా డబల్ బెడ్ రూమ్ ఇచ్చారా అని అన్నారు.వరదలు వచ్చినప్పుడు అర్ధరాత్రినీ సైతం లెక్కచేయకుండా ప్రజలకు భరోసానిచుకుంటూ వరద ప్రాంతాలలో శ్రీధర్ బాబు తిరిగితే నువ్వు మాత్రం దుబాయ్ మస్కట్లో ఎంజాయ్ చేయడానికి వెళ్లావు అప్పుడు ఎందుకు మా దళిత సోదరులు గుర్తుకు రాలేదన్నారు.కళ్యాణ కర్ణాటకలో శ్రీధర్ బాబు ఇన్చార్జి చేసిన పరిధిలో 26 సీట్లు గెలిస్తే పది సీట్లు వచ్చాయని నీ చదువురానితనానికి సరైన సంఖ్య తెలుసుకోకుండా నువ్వు చదువుకున్న సంఖ్య చెప్పడం హాస్యాస్పదం అన్న8.అంబేద్కర్ వాదివి అని చెప్పుకునే నీవు అసలు అంబేద్కర్ పెళ్ళిలకు అయ్యగారిని వద్దన్నాడు ఆ విషయం నీకు తెలుసా..అని ప్రశ్నించారు.రాను రాను ఎండ బాగా కొట్టిన, వర్షం బాగా పడిన, చలి బాగా పెట్టిన శ్రీధర్ బాబు కారణము అనేలా పెద్దపెల్లి జడ్పీ చైర్మన్ తీరు ఉందిని ఎద్దేవా చేశారు. శ్రీధర్ బాబు ఉద్దండ నాయకులతో జాతీయ స్థాయి రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు.శ్రీధర్ బాబు స్వాగత కార్యక్రమన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు ఇచ్చిన ఆధార అభిమానాన్ని చూసి దళిత బహుజనలంత శ్రీధర్ బాబు వెంటే ఉన్నారని ఓటమి భయంతో ఇలాంటి చౌకబార విమర్శలు చేయడం సరైనది కాదని చౌకబార్ విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంతెన సత్యం, వేల్పుల రాజయ్య, లైసెట్టి రాజు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజకీయాల్లో మారిపోతున్న స్క్రిప్ట్‌లు

**హైదరాబాద్ :**



ఎన్నికలు దగ్గరపడుతుండటంతో తెలంగాణ రాజకీయాల్లో స్క్రిప్ట్‌లు మారిపోతున్నాయ్. ఏ పార్టీలో అయితే తమకు అనుకూలంగా ఉంటుందో.. ఏ పార్టీ అయితే టికెట్ హామీ ఉంటుందో అక్కడికి చేరిపోతున్నారు. ఇప్పటికే అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు అటు నుంచి ఇటు.. ఇటు నుంచి అటు జంపింగ్‌లు చేసేశారు. మరీ ముఖ్యంగా కన్నడనాట ఎవరూ ఊహించని రీతిలో కాంగ్రెస్ గెలుపొందడంతో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా సీన్ మారిపోయింది. కర్ణాటకలో గెలవడంతో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలో నూతనోత్సాహం వచ్చింది. దీంతో కార్యకర్తలు, నేతలు యమా జోష్‌లో ఉన్నారు. కర్ణాటక తర్వాత తెలంగాణలోనే ఎన్నికలు జరగబోతున్నాయ్. ఈ ఎన్నికల్లో ఎలాగైనా సరే కేసీఆర్‌ను గద్దె దించాలని కాంగ్రెస్ వ్యూహాత్మకంగా ముందుకెళ్తోంది. అందుకే 2014, 2018 ఎన్నికల సమయంలో పార్టీ మారిన కాంగ్రెస్ నేతలందర్నీ తిరిగి సొంత గూటికి తీసుకొచ్చే పనిలో పడ్డారు. ఈ క్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి శుక్రవారం నాడు గాంధీ భవన్ వేదికగా శశిధర్ రెడ్డి.. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ ఠాగూర్, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిల సమక్షంలో కండువా కప్పుకున్నారు. ఈయనతో పాటు సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ కీలక నేత డాక్టర్ మట్టా దయానంద్, డాక్టర్ మట్టా రాగమయి కాంగ్రెస్‌లో చేరారు.కొందరు కీలక నేతలు బీఆర్ఎస్, నుంచి బయటికొచ్చేసి తిరిగి కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు.

# జీవో రద్దు ఇక విధివిధానాలపై రాని క్లారిటీ

**హైదరాబాద్ :**

రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల, రాజేంద్రనగర్ నియోజకవర్గాల పరిధిలోని 84 గ్రామాల ప్రజలు జీవో 111తో రెండు దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్నారు. సీఎం కేసీఆర్ ట్రిపుల్ వన్ జీవో రద్దు చేస్తూ అసెంబ్లీలో ప్రకటించారు. క్యాబినెట్ మీటింగ్‌లో ఆమోద ముద్ర వేశారు. దీంతో జీవో పరిధిలోని గ్రామాల్లో సంబరాలు, సీఎం కేసీఆర్‌కు పాలాభిషేకాలు చేశారు. అంత వరకు ఓకే.. కానీ.. స్థానిక ప్రజలను అనేక అనుమానాలు వేధిస్తున్నాయి.జీవో ఎత్తివేసిన తర్వాత అనుమతులు ఎలా ఇస్తారు? గ్రీన్ జోన్ పరిధిలో ఏయే గ్రామాలను ఎంపిక చేస్తారు? గ్రీన్ జోన్ పరిధిని ఏ ప్రాతిపాదికన నిర్ణయిస్తారు? జంట జలాశయాలపైన ఉన్న గ్రామాల నుంచి మురుగునీరు జలాశయాల్లో కలవకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటారు? ఇప్పటికే కొన్ని గ్రామాల్లో అక్రమంగా లే అవుట్లు వెలిశాయి. వాటికి అనుమతులు ఎలా ఇస్తారు? ట్రిపుల్ వన్ జీవో రద్దు తర్వాత.. కొత్త విధివిధానాలు ఎలా ఉండబోతున్నాయనేది ఇంకా సస్పె న్స్ గానే మారింది. గండిపేట, హిమా యత్ సాగర్ జలాశయాల చుట్టూ 5 కిలో మీటర్ల పరిధిని గ్రీన్ జోన్‌గా నిర్ధారించే అవకాశాలున్నాయి. గ్రీన్ జోన్‌లో కాలుష్యం వెదజల్లే పరిశ్రమలకు అనుమ తించే అవకాశం లేదు. ఇక మురుగు నీరు జంటజలాశయాల్లో కలవ కుండా 11 ఎస్టీపీలను నిర్మిస్తున్నారు. గండిపేట జలాశయం చుట్టూ 5, హిమాయత్ సాగర్ జలాశయం చుట్టూ 6 ఎస్టీపీలు నిర్మించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. జంట జలాశయాల పరిరక్షణపై పర్యావరణ వేత్తలు ఆందోళన చెందాల్సిన పనిలేదని మాత్రం చెబుతున్నారు లోకల్ ఎంపీ రంజిత్ రెడ్డి చెబుతున్నారు.ఇక మొయినాబాద్, శంకర్ పల్లి, శంషాబాద్ మండలాల్లో ఇప్పటికే చాలా వరకు ఊఓఆం అనుమతులు లేకుండా అక్రమ లే అవుట్లు భారీగా వెలిశాయి. వాటి విషయంలో ఏ విధంగా ముందుకు వెళ్లాలనే దానిపై మున్సిపల్ శాఖ కసరత్తు చేస్తోంది. ఊఓఆం పరిధిలో దాదాపుగా పది వేల ఎకరాల్లో అక్రమ వెంచర్లు వెలిసినట్లు ప్రాథమిక అంచనా. 111 జీవో నేపథ్యంలో ఆ ప్లాట్లను ఇన్నాళ్లు నిషేధిత జాబితాలో ఉంచారు. వాటికి సంబం ధించి నోటరీతో ఇన్నాళ్లు సరిపెట్టుకున్నారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియ చేయలేదు. జీవో రద్దు ప్రకటన తర్వాత. విధి విధానాలు ఖరారు కాకపోవడంతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదు.

# చేనేత కార్మికులకు సమస్యలు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**శ్రీకాకుళం**

కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మూలంగా చేనేత రంగం మరింత సంక్షోభంలోకి నెట్టబడిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్వి రమణ అన్నారు. లావేరు లో శనివారం నాడు పర్యాటనలో భాగంగా చేనేత కార్మికుల స్థితిగతులను పరిశీలించారు. చేనేత కార్మికులు సమస్యలపై ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేత కార్మికులకు జీవిత బీమా ద్వారా వచ్చిన స్కాలర్షిప్ సౌకర్యాన్ని అదే విధంగా ప్రమాద బీమాను ఆరోగ్య భీమాను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం 20% శాతం జీఎస్టీ చేనేతపై విధించడం వల్ల మగ్గాలు మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా చేనేత పరిశ్రమకు రిజర్వ్ చేసిన 11 రకాల చేనేత వస్త్రాలను పవర్ మిల్ ద్వారా నేయడం వల్ల చేనేత కార్మికులు పనులు లేక వలస వెళ్లి పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా చేనేత కార్మికులపై భారాలవేసి పవర్ లూమ్ కి రాయితీలు బిజెపి ప్రభుత్వం ఇస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో 45 సంవత్సరాల దాటిన చేనేత కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని 200 యూనిట్స్ వరకు ఉచిత కరెంటు ఇస్తామని మూడు సెంట్ల స్థలంలో మగ్గం సెడ్ తో కూడిన ఇల్లు నిర్మిస్తామని వాగ్దానం చేసి హామీలు తుంగలో తొక్కారని విమర్శించారు. రాష్ట్రంలో రెండు లక్షల మగ్గాలు ఉన్నాయని వీటిపై 9 ఉపవృత్తుల్లో సుమారు 6 లక్షల మంది పనిచేస్తున్నారని కేవలం 81,000 మందికి మాత్రమే వైఎస్ఆర వైయస్సార్ నేస్తం ఇస్తున్నారని వారు ఆరోపించారు .మన జిల్లాలో సుమారు 5000 కుటుంబాలు చేనేతమైన పని చేస్తుంటే కేవలం 1308 మంది మాత్రమే వైయస్సార్ నేస్తం వస్తున్నారని వారు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు ఇవ్వవలసిన నూలు సబ్సిడీ త్రీప్టి ఫండ్ రాష్ట్ర ప్రభుత్వం 80 కోట్ల రూపాయలు జమ చేయవలసినది జమ చేయకపోవడంతో అనేక సహకార సంఘాలు మూతపడుతున్నాయని వారు విమర్శించారు. మన జిల్లాలో 15 సహకార సంఘాలు మూతపడ్డాయని వారన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ పిల్లలకు చేనేత వస్త్రాలు కొనుగోలు చేయకుండా పవర్లూమ్ కొనుగోలు చేయడం వల్ల చేనేత కార్మికులకు పనులు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని జీఎస్టీ రద్దు చేయాలని 11 రకాల చేనేత వస్త్రాలను చేనేత కార్మికులతోనే చేయించాలని వారు డిమాండ్ చేశారు. ఇ కార్యక్రమం లో సిఐటియు మండల కన్వీనర్ ఎం.గౌరీశంకర్, సిఐటియు జిల్లా కమిటీసభ్యులుఎల్.రాంబాబు,ఎ.ఈశ్వర్రావు,కె.వెంకట్రావు,ఇ.సత్తిబాబు,కె.శ్రీనువాస రావు,కె.కమళ,కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2 చుట్టూ రాజకీయం

**హైదరాబాద్ :**

సెప్టెంబర్-17 వచ్చిన ప్రతిసారి ఃఖీ-బీజేపీ మధ్య వాగ్వాదం నడుస్తూనే ఉంటుంది. తాము అధికారంలోకి వస్తే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని ఇప్పటికే ప్రకటించింది బీజేపీ. ఇప్పుడు రాష్ట్రంలో కమలం, గులాబీ మరోవార్‌కి రంగం సిద్ధమైంది. ఈసారి టాపిక్ జూన్-2. పోటీపోటీగా అవతరణ దినోత్సవాలను నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నాయి రెండు పార్టీలు. అటు కాంగ్రెస్ కూడా అవతరణ వేడుకల నిర్వహణపై రేపు ఓ సమావేశాన్ని జరుపుతోంది. ఎన్నికలవేళ పార్టీలన్నీ మరోసారి సెంటిమెంట్ అస్త్రాన్ని బలంగా తెరపైకి తెస్తున్నాయి. అయితే, తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ప్లాన్ చేస్తోంది ప్రభుత్వం. 21 రోజుల పాటు ప్రతి రోజూ ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇప్పుడు కూడా సీన్‌లోకి వస్తోంది. ప్రభుత్వానికి ధీటుగా ..అవతరణ వేడుకల్ని నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తోంది.గత ఏడాది కూడా ఢిల్లీలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించింది కేంద్రం. కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలు జరిగాయి..అమిత్ షా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈసారి దశాబ్ది వేడుకల్ని అంతకంటే ఘనంగా నిర్వహించాలని భావిస్తోంది కేంద్రం. అయితే వేదిక మాత్రం ఇంకా డిసైడ్ కానట్లు తెలుస్తోంది. గత ఏడాది మాదిరిగానే ఢిల్లీలోనే జరుపుతారా? లేక తెలంగాణలో నిర్వహిస్తారా అన్న విషయంలో స్పష్టత రావాల్సి ఉంది గతంలో ఢిల్లీలో జరిపారు కాబట్టి.. ఈసారి హైదరాబాద్‌లో కేంద్రసాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జూన్-2 వేడుకలను జరపాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. పలువురు కేంద్ర మంత్రులు కూడా హాజరవుతారని తెలుస్తోంది.. పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని యోచిస్తోంది బీజేపీ. అసలే ఇది ఎన్నికల టైమ్. గట్టిగా మరో 5 నెలల టైమ్ కూడా లేదు. పైగా అవతరణ దినోత్సవం అంటే సెంటిమెంట్ అంశం. ఈసారి జరిగేవి దశాబ్ది వేడుకలు కాబట్టి.. రెండు పార్టీలు ఎవరూ తగ్గడం లేదు. ఇక రేపు గాంధీ భవన్‌లోనూ పీసీసీ ఆధ్వర్యంలో ఓ సమావేశం జరుగుతోంది. అవతరణ వేడుకలను పార్టీ తరపున ఎలా నిర్వహించాలనే అంశంపై చర్చిస్తారు ముఖ్యనేతలు..సో.. ప్రస్తుతానికి రాజకీయమంతా జూన్-2 చుట్టూ తిరుగుతోందన్నమాట.

# శిశువు విక్రయం



**నూజివీడు**

నవ మాసాలు మోసి మూడో కాన్పులో ఆడ శిశువుకి జన్మనిచ్చిన తల్లికి ఆ శిశువుని విక్రయించారన్న సంగతి సంగతి తెలుసుకొని శిశువు కావాలంటూ జన్మనిచ్చిన తల్లి వసుంధర ఆవేదన వ్యక్తం చేస్తోంది.

నూజివీడు మండలం వెంకటాయపాలెం శివారు ఓగిరాల తండాకు చెందిన ఓడిత్య .మూర్తి,వసుంధరకు ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.వీరికి ముందు రెండు కాన్పులలో ఇద్దరు ఆడపిల్లల పెద్ద పాప నాలుగు సంవత్సరాలు,చిన్న పాప రెండు సంవత్సరాలు.భార్యాభర్తలు ఇద్దరు మూడో కాన్పులో ఆడపిల్ల పుడితే ఎవరికైనా ఇద్దాము అనుకున్న తరుణంలో ఆ విషయం విన్న మధ్యవర్తి నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో మూడో కాన్పులో ఆడ శిశువుకు జన్మనిచ్చిన వెంటనే మూడవరోజు ఆ బిడ్డను మధ్యవర్తి ద్వారా ఇద్దరు ప్రభుత్వం ఉద్యోగాలకు అప్పచెప్పిన వైనం.భార్య వీఆర్వో కాగా భర్త ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్న తణుకు చెందిన భార్యాభర్తలు పుట్టిన ఆడ శిశువును వాళ్ల ఊరు అయిన తణుకుకు తీసుకువెళ్లారు.బిడ్డకు జన్మనిచ్చిన తల్లి వసుంధర మూడో రోజు ఇంటికి వచ్చిన దగ్గర నుండి గత ఏడు నెలలుగా ఫోన్లో పాప ఫోటో చూస్తూ మనోవేదన గురై ఆరోగ్యం క్షీణించి పోవడంతో తన బిడ్డ తనకు కావాలంటూ కన్నీరు మున్నీర వుతుండగా ఒక్కసారిగా అధికారులు ఆమె ఇంటికి వచ్చి విచారణ చేపట్టారు.తల్లి వసుంధర మాట్లాడుతూ ఎవరు ఫిర్యాదు చేశారో తెలియదు కానీ అధికారులు వచ్చి మమ్మల్ని విచారించారు ఏది ఏమైనప్పటికీ నా బిడ్డ మీద ఉన్న ప్రేమతో నాకు కావాలంటూ నేనే నూజివీడు రూరల్ పోలీస్ స్టేషన్లో బాధతో నా భర్త పై ఫిర్యాదు చేశా. మా బిడ్డను తణుకు నుండి తీసుకువచ్చిన అధికారులు ఏలూరులో వారి సమక్షంలో ఉంచి కనీసం నాకు చూపించకుండా పెట్టడంతో నేను మనోవేదనకు గురవుతున్నాను ఇప్పటికైనా అధికారులు స్పందించి నా బిడ్డను నాకిస్తే ఇద్దరు ఆడపిల్లలతో పాటు ఆ మూడో బిడ్డను కూడా సాదుకుంటానంటూ కన్నీటి పర్యావంతమైన తల్లి వసుంధర.ఐసిడిఎస్ సిడిపిఓ నూరాణిని వివరణ కోరగా శిశువుని ఇచ్చిన మాట వాస్తవమేనని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని శిశువును తీసుకెళ్లిన వారి దగ్గర నుండి శిశువును తీసుకువచ్చి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా ప్రభుత్వ సమగ్ర శిశు అభివృద్ధి సంరక్షణ కార్యాలయంలో ఉందని ఆడ శిశువుని విక్రయించారా లేదా ఏం జరిగిందన్న కోణంలో జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ విచారిస్తుందని,అదేవిధంగా నూజివీడు రూరల్ పోలీసులు కూడా విచారిస్తున్నారని ఆమె తెలిపారు.నూజివీడు డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ ను వివరణ కోరగా వసుంధర మూడో కాన్పులో ఆడ శిశువుకు జన్మనిచ్చిన మూడవరోజు ఆ శిశువును విక్రయించారని ఐసిడిఎస్ అధికారులు ఫిర్యాదుతో రంగంలోకి దిగిన రూరల్ పోలీసులు శిశువును చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పజెప్పి కేసు దర్యాప్తు వేగవంతం చేస్తున్నామని ఆయన తెలిపారు.

# దాన్యం కొనుగోలు జూన్ 2, నాటికి పూర్తి చేయాలి

**మెదక్**



ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం చేసి జూన్ 2 నాటికి పూర్తయ్యేలా చూడవలసినదిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మండల ప్రత్యేక అధికారులు, ఆర్డీఓలు, తహసీల్ధార్లు, డిఎస్పీలకు సూచించారు. శనివారం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం పై అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ మిల్లుల వద్ద హమాలీలలను అధిక సంఖ్యలో పెట్టుకొని ధాన్యం అన్ లోడింగ్ త్వరితగతిన అయ్యేలా తహసీల్ధార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, గిర్దావర్లు మిల్లుల వద్ద ఉండి పర్యవేక్షిస్తూ మిల్లర్లను పురమాయించాలని అన్నారు. అన్ లోడింగ్ ఎంత త్వరగా అయితే అంతత్వరగా తిరిగి కొనుగోలు కేంద్రాలకు లారీలు తరలించి లోడింగ్ చేసి పంపుటకు వీలవుతుందని అన్నారు. కేంద్రం నిర్వాహకులు కూడా రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం తూకం అయిన వెంటనే లోడింగ్ చేసి మిల్లులకు తరలించాలన్నారు.మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా తక్షణమే దించుకొని ట్రక్ షీట్ ఇచ్చేలా నిరంతరం పర్యవేక్షిస్తూ మండల వారీగా, మిల్లు వారీగా రోజు వారి లోడింగ్, ఆన్ లోడింగ్ నివేదిక అందజేయవలసినదిగా జిల్లా పౌర సరఫరాల అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 2 నుండి రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభమవుతున్నందున ధాన్యం సేకరణలో మరింత వేగం పెంచాలని కేంద్రం నిర్వాహకులకు, అధికారులకు సూచించారు. ఎక్కడైనా మిల్లర్లు ధాన్యం దించుకోవడంలో అలసత్వం వహిస్తే నోటీసులు జారీ చేయాలన్నారు. గత సీజనుతో పోలిస్తే ధాన్యం సేకరణ అధికంగా ఉన్న అక్కడక్కడా రైతులు ధర్నాకు దిగుతున్నట్లు వార్తలు వస్తున్నాయని, అటువంటి సునిశిత కేంద్రాలను గుర్తించి అనవసరంగా ధర్నాలు, సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసుల సహకారంతో తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా రెవెన్యూ అధికారులకు సూచించారు. ధాన్యం ఎక్కువగా ఉన్న కేంద్రం నిర్వాహకులు తూకం వేసి గన్ని బ్యాగులో ధాన్యం నింపి రెడీగా పెట్టుకోవాలని, లారీలు వచ్చిన వెంటనే లోడింగ్ చేసి మిల్లులకు తరలించాలన్నారు

# కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు ఆసరా

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**సూర్యాపేట**



కళ్యాణ లక్ష్మీ పేదలకు వరం అని కోదాడ అభివృద్ధి ప్రదాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం చిలుకూరు మండల కేంద్రంలోని రైతు వేదిక నందు చిలుకూరు మండలానికి చెందిన 73 మంది లబ్ధిదారులకు 73 లక్షల 8 వేల 465 రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా 14 మందికి 4 లక్షల 72,000 రూపాయల విలువ గల చెక్కుల పంపిణీ .ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు,కళ్యాణ లక్ష్మి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు సంక్షేమ పథకాల పితామహుడని ఆయన కొనియాడారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంగా మారిందని ఆయన తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని అన్నారు. పేదల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని. ..దీనిలో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలకు సొంత మేనమామగా, అన్నగా ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిళ్ల భారాన్ని తగ్గిస్తున్నారని ఆయన అన్నారు. ఆడబిడ్డ వివాహానికి ఆర్థికంగా ఆదుకొని ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని అన్నారు. ప్రతీ పేదింటి ఆడబిడ్డకు పెళ్లికానుకగా 1,00,116 /- ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ సర్కార్ అని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన ఇలాంటి పథకాలు గతంలో ఏ ప్రభుత్వాలు కూడా అమలు చేయలేదని,కేవలం టీఆర్ఎస్ సర్కార్ మాత్రమే అమలు చేస్తున్నదని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆస్పతుల్లో ప్రసవం, కేసీఆర్ కిట్ మొదలుకొని ఆడపిల్ల పెండ్లి చేసేవరకు ఇంట్లో పెద్దన్నగా ఎంతో మంది పేద కుటుంబాలకు అండగా కేసీఆర్ నిలిచారని అన్నారు.ఈ పథకాలతో రాష్ట్ర వ్యాప్తంగా వేల కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత కేసీఆర్ కే దక్కుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజేశ్వరి, డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు జానిమియా, సొసైటీ చైర్మన్లు జనార్ధన్, భాష్యం సైదులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దొడ్డ సురేష్, బెల్లంకొండ రమణ నాగయ్య, తాళ్లూరు శ్రీనివాసరావు, కస్తూరి నరసయ్య ,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్ష,కార్యదర్శులు, , బి ఆర్ ఎస్ నాయకులు, ప్రభుత్వ అధికారులు, నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ-బీఆర్ఎస్ రెండూ దగ్గరవుతున్నాయా..?

**హైదరాబాద్ :**

;ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ బీజేపీ-బీఆర్ఎస్ రెండూ దగ్గరవుతున్నాయా..? అందుకే ఈ మధ్య అటు బీజేపీని బీఆర్ఎస్.. బీఆర్ఎస్‌ను బీజేపీ విమర్శించుకోవట్లేదా..? మరీ ముఖ్యంగా మోదీ సర్కార్ అంటే ఒంటికాలిపై లేచే గులాబీ బాస్ కేసీఆర్ ఇందుకే సైలెంట్ అయ్యారా..? తెలంగాణలో అవసరమైతే బీఆర్ఎస్సే గెలవాలే తప్ప కాంగ్రెస్ మాత్రం అస్సలు గెలవకూడదని బీజేపీ కోరుకుంటోందా..? తెలంగాణలో గెలుపోటములు కంటే పార్టీ జాతీయ ప్రయోజనాలే ముఖ్యమని బీజేపీ భావిస్తోందా..? అంటే ఇదే అక్షరాలా నిజమని అటు ఢిల్లీలో.. ఇటు తెలంగాణలో జరుగుతున్న తాజా పరిణామాలను బట్టి చూస్తే స్పష్టంగా అర్థమవుతోంది. బీజేపీ-బీఆర్ఎస్ మధ్య అసలేం నడుస్తోంది..? బీజేపీ మాస్టర్ ప్లానేంటి..? అధికారంలోకి వచ్చేస్తున్నాం.. రోజులు లెక్కపెట్టుకోండని చెప్పిన బీజేపీ.. ఇప్పుడు సడన్‌గా ఎందుకు ఢీలా పడిపోయిందనే విషయాలు చూస్తే ... తెలంగాణలో అధికార పార్టీ బీఆర్ఎస్‌కు అసలు సిసలైన ప్రధాన ప్రతిపక్షమన్నా, రెండో స్థానంలో ఉండేది ఏ పార్టీ అంటే.. కాంగ్రెస్సే అని రాజకీయ విశ్లేషకులు రాష్ట్ర ప్రజలు చెప్పుకుంటూ ఉంటారు. అయితే ఎప్పటికప్పుడు ఈ విషయాలను బీజేపీ ఖండిస్తూ.. తామే ప్రధాన ప్రతిపక్షమని అంతేకాదు రానున్న ఎన్నికల్లో గెలవబోతున్నామని కచ్చితంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని కమలనాథులు చెప్పుకుంటూ వస్తున్నారు. కేసీఆర్ సర్కార్‌కు రోజులు దగ్గరపడ్డాయని కౌంట్ డౌన్‌తో కూడా బోర్డులు సైతం బీజేపీ ప్రధాన కార్యాలయం దగ్గర దర్శనమిచ్చాయ్. అయితే ఇదంతా గతం.. ఇప్పుడు మొత్తం మారిపోయింది. తాము అధికారంలో రావడం సంగతి దేవుడెరుగు కానీ.. కాంగ్రెస్ మాత్రం అధికారంలోకి రాకూడదని బీజేపీ భావిస్తోంది. ఇదంతా రాష్ట్రంలో ఉండే బీజేపీ నేతలు అనుకుంటున్నారంటే తప్పులు కాలేసినట్లే.. కేంద్ర పెద్దలే భావిస్తున్నారని తెలంగాణకు చెందిన బీజేపీ జాతీయ నేతే 'చిట్‌చాట్'లో చెప్పడం ఇప్పుడు వ్యవహారం గల్లీ నుంచి ఢిల్లీ వరకూ హాట్ టాపిక్ అవుతోంది. అంతేకాదు.. కేసీఆర్ వ్యతిరేక అంశం నిర్మించడంలో బండి సంజయ్ విఫలమయ్యారని బీజేపీ నేతే చెబుతుండటం గమనార్హం. ఇవన్నీ ఒక ఎత్తయితే ప్రస్తుతానికి తెలంగాణ బీజేపీలోకి వలసలు మాత్రం అస్సలే ఉండవని.. ప్రస్తుతానికి వలసలు క్లోజ్ అయ్యాయని ఢిల్లీ వేదికగా చెప్పడం ఇప్పుడీ వ్యవహారంపైనే ఎక్కడ చూసినా చర్చ నడుస్తోంది. ఏ ఇద్దరు కలిసినా బీజేపీ-బీఆర్ఎస్ గురించే చర్చించుకుంటున్నారు.

# బడా బాబులే టార్గెట్ గా ముఠా

**హైదరాబాద్ :**

బాగా చదువుకున్నాడు... విదేశాల్లో మంచి ఉద్యోగం కూడా చేశాడు.. ఇక్కడి వరకు చాలా బాగుంది.. కానీ.. మెదడులో ఉన్న పురుగు మెసిలిందో ఏమో.. చేస్తున్న జాబ్ వదిలేసి.. హైదరాబాద్ వచ్చేశాడు. పెద్ద పెద్ద వారిని టార్గెట్‌గా చేసుకుని.. వాళ్ల లూప్ హోల్స్ తెలుసుకుంటూ.. బ్లాక్ మెయిల్ చేస్తూ.. వక్ర మార్గంలో డబ్బులు సంపాధించటం మొదలుపెట్టాడు. వివరాల్లోకి వెళ్తే.. ప్రదీప్ అనే యువకుడు బాగా చదువుకున్నాడు. యూఎస్‌లో ప్రముఖ ఐటీ కంపెనీలో ఉద్యోగం చేశాడు. జాబ్ చేయటం ఇష్టం లేకనో.. హాలీవుడ్ సినిమాల ప్రభావమో.. సులభ పద్ధతిలో డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలోనే యూఎస్ నుంచి నేరుగా హైదరాబాదుకు వచ్చాడు ప్రదీప్. మరో ఇద్దరితో కలిసి హైదరాబాద్ నగరంలోని ప్రముఖ స్కూల్స్, బిజినెస్ మ్యాన్లు, గవర్నమెంట్ డాక్టర్లను టార్గెట్‌గా చేసుకొని వారిని బ్లాక్ మెయిల్ చేసి వారి వద్ద నుంచి లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నాడు. ఈ ముఠా బిజినెస్ మ్యాన్ లూప్ హోల్స్ ఆధారంగా చేసుకుని బ్లాక్ మెయిల్ పాల్పడుతున్నారు. ప్రభుత్వ విభాగాలకు ఫిర్యాదు చేస్తామని బెదిరిస్తూ వారి వద్ద నుంచి లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ ప్రముఖ స్కూల్ మేనేజ్‌మెంట్‌ని బ్లాక్ మెయిల్ చేసి వారి వద్ద నుంచి 25 లక్షల రూపాయలు డిమాండ్ చేశారు. ఆ స్కూల్ మేనేజ్‌మెంట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగారు. వ్యాపారవేత్తలను, ప్రముఖ స్కూల్, గవర్నమెంట్ డాక్టర్లను టార్గెట్‌గా చేసుకొని బ్లాక్‌మెయిల్ చేస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. యూఎస్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ప్రదీప్, శ్రీకాంత్, రాజేష్ అనే మరో ఇద్దరు యువకులతో కలిసి ఒక ముఠాగా ఏర్పడి నగరంలో ఉన్న ప్రముఖ వ్యాపారవేత్తలు, స్కూల్ మేనేజ్‌మెంట్, గవర్నమెంట్ డాక్టర్లను టార్గెట్‌గా చేసుకుని వారి లోపాలను ఎత్తిచూపుతూ ప్రభుత్వ విభాగాలకు ఫిర్యాదు చేస్తామంటూ బ్లాక్‌మెయిల్ చేస్తూ వారి వద్ద నుంచి లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నట్టు మల్కాజిగిరి పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బస్తీ దవాఖన ను ప్రారంభించిన ఎమ్మెల్యే, మేయర్

**మేడ్చల్**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 15వ డివిజన్ లో స్థానిక ఎమ్మెల్యే వివేకనంద,మేయర్ శ్రీమతి కోలన్ నీలా పాదయాత్ర చేస్తూ రాజీవ్ గాంధీ నగర్ లో స్థానిక కార్పొరేటర్ గాజుల సుజాత తో కలిసి నూతనంగా నిర్మించిన బస్తీ దవాఖాన, ఓపెన్ జిమ్ చిల్డ్రన్ పార్క్ లను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ శ్రీమతి కోలన్ నీలా మాట్లాడుతూ.. కాలనీలలో,బస్తీలలో ప్రజల కోసం మెరగైన వైద్య సదపాయాలు అందించడానికి తెలంగాణ ప్రభుత్వం బస్తీ దవాఖానను ఏర్పాటు చేసిందని నిపుణులైన వైద్యులతో వైద్య సేవలు అందిస్తుంది కావున అందరు వైద్య సేవలను ఉపయోగించుకోవాలని మేయర్ నీలా అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, డీఎంహెచ్వో శ్రీనివాస్ రావు డిప్యూటీ డీఎంహెచ్వో అనంద్ ఎంఎంహెచ్వో నిర్మల, బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ మరియు అనుబంధ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు ఉన్నత అధికారులు, మెడికల్ ఆఫీసర్స్, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ వల్ల మంథని కి ఎటువంటి మేలు జరగలేదు

**మంథని**



మంథని పట్టణం మున్సిపాలిటీగా మారిన తర్వాత మంథని కి ఎటువంటి మేలు జరగలేదని బిజెపి రాష్ట్ర నాయకులు చందుపట్ల సునీల్ రెడ్డి ఆరోపించారు.శనివారం మంథని పట్టణంలోని కూరగాయల, చికెన్ మార్కెట్ లను బీజేపీ రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సందర్శించి వర్తకుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ మంథని మున్సిపాలిటీ చేసిన అప్పటి నుండి మంథని ఎటువంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని,గ్రామపంచాయతీగా ఉన్నపుడు మార్కెట్ గిరాకీ విపరీతంగా ఉండి మహిళలకు ఉపాధి అవకాశలు ఉండేవన్నారు. మంథని మున్సిపాలిటీ చేసి ఇళ్ల పర్మిషన్ కు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారే తప్ప ప్రజలకు ఎలాంటి న్యాయం చేయడం లేదన్నారు. ఉన్న ఒక మార్కెట్ పరిస్థితి చాల దారుణంగా తాయారు అయ్యిందని ఏక్కడ చూసిన మురుగు నీరు, వ్యర్థ పదార్థాలు వేస్తున్నారని డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని,కనీసం చెత్తకుండీలు, డంపింగ్ యార్డ్ లేవని విమర్శించారు. ఈ వ్యర్థల వల్ల విపరీతంగా అంటు వ్యాధులు వస్తాయన్నారు. ఎప్పటికైనా మార్కెట్లో అండర్ డ్రైనేజీ సిస్టమ్ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని అసెంబ్లీ కో కన్వినర్ నాంపల్లి రమేష్, పట్టణ అధ్యక్షులు ఎడ్ల సదశివ్, ప్రధాన కార్యదర్శి సబ్బాని సంతోష్, ముత్తారం మండల ఇంచార్జ్ పోతారవేని క్రాంతికుమార్, సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్, కోరబోయిన మల్లిక్, బూడిద తిరుపతి పట్టణ ఉపఅధ్యక్షులు దాసరి శ్రవణ్, యువ నాయకులు ఎడ్ల సాగర్, పార్వతి విష్ణు, బుర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు కేంద్రం సాయంపై చర్చకు కేసీఆర్ సిద్ధమా?

**తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ కంపెనీగా మారింది**

**తెలంగాణ ప్రభుత్వంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజం**

**హైదరాబాద్ :**



తెలంగాణ ప్రభుత్వంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి కేసీఆర్ టార్గెట్‌గా తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆయన మీడియాతో మాట్లాడారు. 2014లో సీఎంగా ప్రమాణస్వీకారం చేయకముందే కేసీఆర్ తల నరుక్కోవాలని వ్యాఖ్యానించారు. దళిత సీఎం, మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూం ఇళ్లు సహా కొన్ని వందల సార్లు తెలంగాణ సీఎం కేసీఆర్ మాట తప్పారని విమర్శించారు. తెలంగాణకు కేంద్రం సాయంపై చర్చకు సిద్ధమని కేసీఆర్‌కు కిషన్ రెడ్డి సవాలు విసిరారు. తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ కంపెనీగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో దేశవ్యాప్తంగా డబ్బులు పంచడం కోసమే 111 జీవో రద్దు చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలకు 111 జోవో పరిధిలో వందలాది ఎకరాలున్నాయన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు కలసి మాట్లాడుకుని కార్యాలయాలకు భూములు తీసుకున్నారని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబానికి భూ దాహం, అప్పుల దాహం తీరటం లేదని ధ్వజమెత్తారు. నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం కేసీఆర్ హాజరుకావపోవటం తెలంగాణకు తీవ్ర నష్టం అన్నారు. నీతి ఆయోగ్ సమావేశం కంటే కేసీఆర్‌కు ముఖ్యమైన పని ఏముందో చెప్పాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ సీఎం రేసులోకి సీతక్క

**హైదరాబాద్ :**




తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సీఎంగా సీతక్కే అవుతారని ఆ పార్టీలో మెజారిటీ భావిస్తోంది. అందుకు తెలంగాణ కాంగ్రెస్ లో నెలకొన్న పరిస్థితులే కారణమని చెబుతున్నారు. తెలంగాణ ఆవిర్భావం తరువాత ఈ ఏడాది నవంబర్ లేదా డిసెంబర్ లో తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతాయి. కొత్త సంవత్సరంలో కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది. ఈ అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఈ సారి ఎలాగైనా తెలంగాణలో కేసీఆర్ పాలనకు చెక్ పెట్టి.. కాషాయం జెండా రెపరెపలాడించాలని కేంద్ర పెద్దల మార్గదర్శనంలో... టీ బీజేపీ నేతలూ ఒక ప్రణాళికతో ముందుకు వెళుతున్నారు. అదే విధంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ సైతం ప్రజల్లోకి నేరుగా దూసుకుపోతోంది. ఆయన అధ్యక్షతన జరుగుతోన్న సభలు, సమావేశాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోంది. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్, ఆయన ఫ్యామిలీపై నేరుగా విమర్శలు గుప్పించ గల సత్తా తెలంగాణలో ఎవరికైనా ఉందా? అంటే అది రేవంత్ ఒక్కరే అన్న భావన ప్రజలలో బలంగా వ్యక్తమౌతోంది. అదీ కాకుండా రాష్ట్ర ఆవిర్భావం తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి నానాటికీ తీసికట్లు అన్నట్లుగా మారిపోయింది. అలాంటి పార్టీ ఇప్పుడు జవసత్వాలు పుంజుకుని బీఆర్ఎస్, బీజేపీలకు దీటుగా పోటీగా నిలిచిందంటే అందుకు కారణం టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి నాయకత్వమేనని పార్టీ అధిష్ఠానం సైతం నమ్ముతోంది. వాస్తవానికి తెలంగాణ తెచ్చింది తానేనని కేసీఆర్ చెప్పుకుంటున్నా.. ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది మాత్రం అప్పటి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ అన్న విషయాన్ని ప్రజలకు చేరువ చేయలేకపోవడమే అప్పటి పార్టీ రాష్ట్ర నాయకత్వం తప్పిదమని అప్పట్లోనే కాదు ఇప్పుడూ విమర్శలు ఉన్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అన్ని విధాలుగా దిగజారిపోయిన కాంగ్రెస్ ను తెలుగుదేశం పార్టీ వీడి వచ్చిన రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చే దిశగా ప్రయత్నాలు సాగించారు. చాలా వరకూ సక్సెస్ అయ్యారు కూడా.అయితే వేరే పార్టీ నుంచి వ్యక్తికి పీసీసీ పగ్గాలు కట్టబెట్టడాన్ని జీర్ణించుకోలేని 'సీనియర్లు' ఆయనకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. ఒక దశలో ఆయన రాజీనామాకు కూడా సిద్ధమయ్యారన్న వార్తలు కూడా వచ్చాయి. అయితే అధిష్ఠానం రేవంత్ కు అనుకూలంగా నిలబడటంతో రేవంత్ నిలదొక్కు కున్నారు. పార్టీని నిలబెట్టారు. ఈ క్రమంలోనే కర్నాటక ఫలితాల తరువాత ఒక్క సారిగా కాంగ్రెస్ పార్టీలో ఊహించని మార్పులు చోటు చేసుకున్నాయి. రేవంత్ దూకుడును నియంత్రించుకున్నారు. సీనియర్లు ధిక్కారాన్ని తగ్గించుకున్నారు. ముందు రాష్ట్రంలో అధికారం ఆ తరువాతే అధికారం, పెత్తనం గురించి ఆలోచిద్దాం అన్న ధోరణి కనబరుస్తున్నారు.కర్నాటకలో డీకే , సిద్ధూ ఐక్యంగా పార్టీని విజయపథంలో నడిపించిన తీరును అనుకరించాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ వచ్చే ఎన్నికలలో విజయం సాధించి అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రిగా అందరికీ ఆమోదయోగ్యంగా ఉండే నేత ఎవరన్న దానిపై పార్టీలో జరిగిన చర్చలో సీతక్క పేరు తెరమీదకు వచ్చిందని ఆ పార్టీ శ్రేణులే చెబుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా ములుగు ఎమ్మెల్యే సీతక్క మావోయిస్టుగా ఉన్నా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి హయాంలో జన జీవన స్రవంతిలోకి అడుగుపెట్టారు. అనంతరం తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు.రాష్ట్ర విభజన.. అనంతరం చోటు చేసుకొన్న వరుస పరిణామాల నేపథ్యంలో తెలంగాణలోని పలువురు టీడీపీ ఎమ్మెల్యేలతో పాటు కాంగ్రెస్ గూటికి చేరారు. ఆ కొద్ది రోజులకే రేవంత్‌కి పీసీసీ చీఫ్ కట్టబెట్టడంపై అప్పటికే పార్టీలోని సీనియర్లు, సూపర్ సీనియర్లు.. అంతా అలిగి ధిక్కార స్వరం వినిపించిన నేపథ్యంలో సీతక్క, వేం నరేంద్రరెడ్డి తదితరులు పార్టీ పదవులకు రాజీనామా చేశారు. కాంగ్రెస్ లోనే కొనసాగుతూ రేవంత్ నాయకత్వానికి అండదండగా మద్దతుగా నడుస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరినా రేవంత్ విషయంలో వ్యక్తమైన వ్యతిరేకత కాంగ్రెస్ పాత కాపుల నుంచి సీతక్కకు ఎదురు కాలేదు. ఎందుకంటే గతంలో ఆమె మావోయిస్టుగా ఉన్నప్పుడూ.. రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత సైతం ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారు.అలాగే కరోనా సమయంలో ఆమె ప్రజలమధ్యే నిత్యం ఉంటూ.. వారి కోసం అహర్నిశలు కష్టపడ్డారు.... ఎవరూ బయటకు అడుగుపెట్టేందుకు కూడా సాహసం చేయని ఆ సమయంలో నెత్తిన ఆహార పదార్థాలు, ఔషదాలు గంప పెట్టుకుని కొండల్లో కోనల్లో ఉంటున్న గిరిజనులకు అందజేయడానికి మైళ్లకు మైళ్లు ఒక్కర్తే నడిచి వెళ్లారు. ఇప్పుడూ ఆమె జనం కష్ట నష్టాలకు వెంటనే స్పందించి ఆదుకోవడానికి ముందుంటారు. గత ఏడాది సంభవించిన భారీ వరదల సమయంలో వరద బాధితులను ఆదుకోవడానికి ఎంతో సాహసోపేతంగా పడవపై వరద నీటిలో బాధితుల వద్దకు వెళ్లిన సందర్భాలున్నాయి. అంతే కాదు వాదాలకు, వివాదాలతో సంబంధం లేకుండా జనం మధ్యే ఉండే ఆమె పార్టీలో అందరికీ అభిమానపాత్రురాలే అంటారు. ఈ నేపథ్యంలోనే 2023 ఏడాది చివర జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటి.. అత్యధిక స్థానాలను గెలుచుకొంటే.. ముఖ్యమంత్రి అభ్యర్థిగా సీతక్క పేరు పరిశీలించే అవకాశాలు మెండుగా ఉన్నాయన్న చర్చ కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా సాగుతోంది.

# భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఘనవిజయానికి ప్రతీక నూతన సన్సద్ భవన్!

## వైయస్సార్సీపి రాజ్యసభ ఫ్లోర్ లీడర్ వి విజయసాయిరెడ్డి

**న్యూ ఢిల్లీ :**



భారత పార్లమెంటు నూతన భవనం మే 28న ప్రారంభమవుతోంది. 1927లో నిర్మించిన ప్రస్తుత సన్సద్ భవన్ కు సమీపంలోని సెంట్రల్ విస్తాలో నిర్మించిన కొత్త భవనంలో పార్లమెంటు ఉభయసభలు రాజ్యసభ, లోక్ సభ కార్యకలాపాలు ఇక కొనసాగుతాయి. ఈ సందర్భంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పార్లమెంటు భవనాల చరిత్ర క్లుప్తంగా తెలుసుకుందాం. ఆధునిక పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు పుట్టినిల్లుగా ఇంగ్లండ్ ను పరిగణిస్తారు. అయితే, బ్రిటిష్ పార్లమెంటును పొరపాటున ఇప్పటికీ చాలా మంది ప్రపంచంలోని పార్లమెంట్లకు మాతృక అని భావిస్తారు. అసలు విషయం ఏమంటే?ప్రఖ్యాత బ్రిటిష్ రాజకీయవేత్త, సంస్కర్త జాన్ బ్రయిట్ 1865 జనవరి 18న బర్మింగ్ హామ్ నగరంలో ప్రసంగిస్తూ ఇంగ్లండ్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన 'ఇంగ్లండ్ ఈజ్ ద మదర్ ఆఫ్ పార్లమెంట్స్' అని అభివర్ణించారు. ప్రాతినిధ్య పార్లమెంటరీ తరహా ప్రజాస్వామ్య వ్యవస్థను ఎంచుకుని, ఆచరణలో అనుసరిస్తున్న అన్ని దేశాలకు మోడల్ ఇంగ్లండ్ అనే అర్థంలో జాన్ బ్రయిట్ అలా మాట్లాడారు. కాని, యునైటెడ్ కింగ్ డమ్ రాజధాని లండన్ లోని వెస్ట్ మినిస్టర్ అబి ప్రాంతంలో ఉన్న బ్రిటిష్ పార్లమెంటు భవనాన్ని (అంటే అందులో సమావేశమవుతూ పనిచేసే పార్లమెంటు ఉభయ సభలు?హౌస్ ఆఫ కామన్స్, హౌస్ ఆఫ్ లార్డ్స్) అన్ని దేశాల పార్లమెంట్లకు మాతృక అనే భావనతో కొందరు బ్రయిట్ అన్న మాటలను వాడుతుంటారు. ఈ సందర్భంగా బ్రిటిష్ పార్లమెంటు చరిత్రను ఒకసారి గుర్తుచేసుకుందాం. 1707?1800 మధ్య లండన్ లోని ఈ పార్లమెంటు గ్రేట్ బ్రిటన్ పార్లమెంటుగా పనిచేసింది. 1801 జనవరి 1 నుంచి పార్లమెంట్ ఆఫ్ యునైటెడ్ కింగ్ డమ్ గా నడుస్తోంది. వెస్ట్ మినిస్టర్ ఆబీ ప్రాంతంలో ఉన్న భవనాల్లో బ్రిటిష్ పార్లమెంటు ఉభయసభలు సమావేశమవుతుండడం వల్ల బ్రిటిష్ తరహా పార్లమెంటరీ వ్యవస్థను వెస్ట్ మినిస్టర్ మోడల్ అని కూడా పిలుస్తారు. గతంలో రెండుసార్లు అగ్నిప్రమాదాల్లో పార్లమెంటు భవనాలు ధ్వంసం కావడం, మళ్లీ నిర్మించడం జరిగింది. లండన్ థేమ్స్ (టెమ్జ్) నది తీరాన ఉన్న పార్లమెంటు భవనాలను ఇప్పుడు మళ్లీ ఆధునికీకరించే పనిచేపడుతున్నారు. 2025లో ప్రారంభమయ్యే నవీకరణ ఆరేళ్ల పాటు సాగుతుందని అంచనా.మారిన పరిస్థితులు, సాంకేతికత, పెరుగుతున్న అవసరాల దృష్ట్యా భారత పార్లమెంటు ఉభయ సభలకు కొత్త భవనం అవసరం ఏర్పడింది. 1927లో నిర్మాణం పూర్తయి నాటి ఇంపీరియల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ కార్యకలాపాలతో ప్రారంభమైన ప్రస్తుత సన్సద్ భవన్ ను అలాగే ఉంచి దగ్గర్లో కొత్త పార్లమెంటు భవనం నిర్మించడం, ఆదివారం ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా కొత్త సన్సద్ భవన్ ప్రారంభించడం నేడు చర్చనీయాంశాలయ్యాయి. భారత రాజ్యాంగ రచనకు వేదికగా ఉపకరించిన పార్లమెంటు భవనంలో తొలి సార్వత్రిక ఎన్నికల తర్వాత పార్లమెంటు ఉభయసభల నిర్వహణకు వీలు కల్పించారు. 1952 ఎన్నికల తర్వాత ఇప్పటి వరకూ 15 మంది ప్రధానమంత్రులు (రెండుసార్లు 13 రోజులు చొప్పున ప్రధానిగా ఉన్న జీఎల్ నందాతో కలిపి), 15 మంది రాష్ట్రపతులు ఈ పార్లమెంటు భవనంలో తమ విధుల్లో భాగంగా ప్రసంగించారు. 14 మంది ఉపరాష్ట్రపతులు (సర్వేపల్లి రాధాకృష్ణన్ నుంచి జగదీప్ ధన్‌ఖడ్ వరకూ) రాజ్యసభ అధ్యక్షుల హోదాలో ఎగువసభ సమావేశాలు నిర్వహించారు. అలాగే, 17 మంది స్పీకర్ల (జీవీ మావలంకర్ నుంచి ఓం బిర్లా వరకూ) ఆధ్వర్యంలో లోక్ సభ సమావేశాలను ఈ భవనంలోనే జరిపించారు. ఇంతటి ఘన చరిత్ర ఉన్న పాత సన్సద్ భవన్ నుంచి ఇక ఉభయ సభల సమావేశాలు, కార్యకలాపాలు కొత్త భవనంలోకి మారడం నిజంగా 21వ శతాబ్దం మొదటి పాతికేళ్లలో గొప్ప పరిణామం. భారత రాజ్యాంగం 73 ఏళ్ల క్రితం అమలులోకి వచ్చినప్పుడు అనేక మంది ఇతర దేశాల మేధావుల వ్యతిరేక అంచనాలకు భిన్నంగా ఇండియాలో ప్రాతినిధ్య పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కాలపరీక్షను తట్టుకుని నిలిచింది. విజయవంతమైంది. ఈ విజయానికి నూతన సన్సద్ భవన్ ప్రతీకగా నిలుస్తుంది

# నౌ సాల్.. నౌ సవాల్'..

**బీజేపీ వైఫల్యాలను ఎండ గట్టిన కాంగ్రెస్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**విజయవాడ :**



నౌ సాల్.. నౌ సవాల్'.. అంటూ బీజేపీ వైఫల్యాలను ప్రతీ రాష్ట్రంలో తెలుపుతున్నామని కాంగ్రెస్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ రేపటి పార్లమెంటు ప్రారంభం రాజ్యాంగ విధానాలకు వ్యతిరేకంగా ఉండటంతో బాయ్ కాట్ చేస్తున్నామన్నారు. స్వాతంత్ర్యయం తరువాత అతితక్కువ పార్లమెంట్ పనిదినాలు ప్రధాని మోదీ వచ్చాకే జరుగుతున్నాయని ఆరోపించారు. ఏ ఒక్క ప్రశ్నకూ పార్లమెంటులో సమాధానం చెప్పనిది నరేంద్రమోదీయేనని.. ఏ చట్టాలు చేసినా ఎటువంటి చర్చ లేకుండా పాస్ చేసింది మోదీయేనని విమర్శించారు.దేశంలో పేదవాడు పేదవాడిగానే మిగిలిపోతున్నాడని, 2014 నుంచీ నిత్యావసరాలు, ఆయిల్, పెట్రోలు ధరలు అధికంగా పెరిగిపోయాయని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. రైతుల ఆందోళన విరమించడానికి కారణమైన కనీస మద్దతు ధర పూర్తిగా వదిలేసారని, రైతు రోజువారీ ఆదాయం 27 రూపాయలుగా తమ రిసెర్చ్‌లో తేలిందన్నారు. రూ. 12లక్షల కోట్లు అదానీ అంశంతో మార్కెట్ నష్టపోయిందని, నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక 14 సీ పోర్టులు అదానీకి వచ్చాయని ఆరోపించారు. దేశ సంపదను గౌతం అదానీకి నరేంద్ర మోదీ అప్పజెప్పారని, మోదీ ప్రధాని అయ్యాక కొన్ని వేల కిలోమీటర్ల భూభాగాన్ని చైనా ఆక్రమించుకుందని అన్నారు.తాను ఎయిర్ ఫోర్స్‌లో ఫైటర్ పైలట్‌గా పని చేశానని, దేశంలో అన్ని పార్టీలు కుల ఆధారిత సెన్సెస్ చేయాలన్నదానికి కట్టుబడి ఉన్నాయని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ బలహీనపరిచి ఆదివాసీలకు రక్షణ లేకుండా చేశారని, సీబీఐ పెట్టిన కేసుల్లో 99శాతం కేసులు ప్రతిపక్ష నేతల మీద పెట్టినవేనన్నారు. 90 వేల కోట్ల నరేగా బడ్జెట్ 60 వేల కోట్లకు తగ్గించారని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.


## 'మోసగాళ్ళకు మోసగాడు' సినిమా ప్రదర్శితమయ్యే థియేటర్లలో 'ఎస్ఎస్ఎంబి 28' టైటిల్ ప్రకటన



'అతడు', 'ఖలేజా' వంటి క్లాసిక్ సినిమాల తరువాత సూపర్ స్టార్ మహేష్ బాబు, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ కలయికలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఎస్-ఎస్ఎంబి 28'(వర్కింగ్ టైటిల్). టాలీవుడ్ అగ్ర చిత్ర నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ లో ఎస్.రాధాకృష్ణ (చినబాబు) భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూజా హెగ్డే, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్నారు. చిత్ర ప్రకటన వచ్చినప్పటి నుంచే ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇటీవల విడుదలైన మహేష్ బాబు ఫస్ట్ లుక్ పోస్టర్ కి అద్భుతమైన స్పందన లభించింది. వెండితెరపై వింటేజ్ మహేష్ బాబుని చూడటానికి అభిమానులు, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

గత కొద్దిరోజులుగా 'ఎస్ఎస్ఎంబి 28' టైటిల్ ఏంటో తెలుసుకోవాలనే ఆసక్తి అందరిలో నెలకొంది. తాజాగా చిత్ర బృందం టైటిల్ వెల్లడికి ముహూర్తం ఖరారు చేసింది. లెజెండరీ నటుడు, సూపర్ స్టార్ కృష్ణ గారి జయంతి సందర్భంగా మే 31న టైటిల్ ని రివీల్ చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఇక్కడ మరో విశేషం ఉంది. కృష్ణ గారు నటించిన ఆల్ టైం హిట్స్ లో ఒకటైన 'మోసగాళ్ళకు మోసగాడు' చిత్రాన్ని ఆయన జయంతి కానుకగా మే 31న 4ఐ లో భారీ సంఖ్యలో థియేటర్లలో విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ సినిమా ప్రదర్శించనున్న అన్ని థియేటర్లలో 'ఎస్-ఎస్ఎంబి 28' చిత్రానికి సంబంధించిన టైటిల్ తో కూడిన గ్లింప్స్ ని విడుదల చేయనున్నారు. పైగా ఈ విడుదల కార్యక్రమం అభిమానుల చేతుల మీదుగా జరగనుంది. అభిమానుల చేతుల మీదుగా 'మాస్ స్ట్రైక్' పేరుతో విడుదలవుతున్న ఈ గ్లింప్స్ అభిమానులకి మాస్ ఫీస్ట్ అవుతుందని చిత్ర బృందం చెబుతోంది. ఇక తండ్రి జయంతి సందర్భంగా ఆయన సినిమా మళ్లీ విడుదల కావడం, ఆ సినిమా ప్రదర్శితమవుతున్న థియేటర్లలో కొడుకు సినిమా గ్లింప్స్ విడుదల చేయడం అనేది సినీ చరిత్రలో ఇదే మొదటిసారి. ఈ అరుదైన ఘటనకు 'ఎస్ఎస్ఎంబి 28' శ్రీకారం చుట్టింది.

ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్న మహేష్-త్రివిక్రమ్ హ్యాట్రిక్ ఫిల్మ్ 'ఎస్-ఎస్ఎంబి 28' సంక్రాంతి కానుకగా 2024, జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. సంగీత ప్రపంచంలో సంచలనాలు సృష్టిస్తున్న తమన్ ఈ చిత్రానికి సంగీత దర్శకత్వం వహిస్తున్న విషయం విదితమే. ఎడిటర్ గా జాతీయ అవార్డ్ గ్రహీత నవీన్ నూలి, కళా దర్శకునిగా ఎ.ఎస్. ప్రకాష్, ఛాయాగ్రాహకుడు గా పి.ఎస్.వినోద్ వ్యవహరిస్తున్నారు.



## జూన్ 9న యూనివర్సిటీ మూవీ రిలీజ్



స్నేహ చిత్ర పిక్చర్స్ బ్యానర్ లో పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణ మూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం యూనివర్సిటీ. ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. జూన్ 9న రెండు తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ: 10వ తరగతిలో పేపరు లీకేజీలు - గ్రూపు 1-2 లాంటి ఉద్యోగ పరీక్షల్లోనూ పేపరులీకేజీలు ఇలా అయితే విద్యార్థుల భవిష్యత్ ఏం కావాలి ? నిరుద్యోగుల జీవితాలు ఏమైపోవాలి ? లంబకోణాలు నేర్పిన వాళ్ళే కుంభకోణాలు జేస్తూ ఉంటుంటే రెక్కలు తెగిన జ్ఞాన పావురాలు విలవిల కోట్టుకుంటూ ఊపిరాడక గింజు కుంటుంటే ఈ విద్యావ్యవస్థ, ఈ ఉద్యోగవ్యవస్థ నిర్వీర్యం కావాలా? కాకూడదు. మనది నిరుద్యోగ భారతం కాదు. ఉద్యోగ భారతం కావాలి అని చాటి చెప్పే చిత్రమే ఈ "యూనివర్సిటీ" రెండు తెలుగు రాష్ట్రాల్లో జూన్ 9న రిలీజ్ అవుతోంది అన్నారు.

నటీనటులు - ఆర్. నారాయణ మూర్తి మరియు నూతన తారాగణం.
పాటలు - గద్దర్ - నిస్సార్ - మోటపలుకులు రమేష్ - వేల్పుల నారాయణ.

గాయకులు - గద్దర్ - జల్దంకి సుధాకర్ - సాయిచరణ్ - గోస్కుల రమేష్ - పల్లె నరసింహం

## ట్రైలర్ తో మెప్పిస్తున్న చక్రవ్యూహం, గ్రాండ్ లాంచ్ చేసిన సాయిధరమ్ తేజ్



మెగా హీరో సాయిధరమ్ తేజ్ విరూపాక్ష తో సంచలన విజయం సాధించారు. ప్రస్తుతం తన తదుపరి చిత్రాల మీద ఫోకస్ పెట్టారు. ఇక ఈరోజు మరొక చిత్రం చక్రవ్యూహం - ది ట్రాప్ ( ఉప శీర్షిక ) ట్రైలర్ ను గ్రాండ్ రిలీజ్ చేసారు. విలక్షణ పాత్రలతో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న అజయ్ ఈ సినిమాలో ప్రధాన పాత్ర పోషించారు.

మిస్టరీ క్రైమ్ నేపథ్యంలో సాగే ఈ కథని మధుసూదన్ దర్శకత్వంలో శ్రీమతి సావిత్రి గారు సహస్ర క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మించారు. పోస్ట్ ప్రొడక్షన్స్ వర్క్స్ పూర్తిచేసుకొని జూన్ 2 న థియేటర్స్ లో రిలీజ్ అవుతుంది. విరూపాక్ష చిత్రం లో అజయ్ పాత్ర నిడివి తక్కువే అయినా తన నటనతో మెప్పించారు. సినిమా సినిమాకి అందులో ఉన్న పాత్రకి తగ్గట్టు బాడీ లాంగ్వేజ్ మరియు హవా భావాలతో తగిన న్యాయం చేస్తూ ఎదిగిన నటుడు అజయ్ ఈ క్రైమ్ స్టోరీ లోను అదే రీతిన ప్రేక్షకుల మెప్పు పొందుతారు అనడం లో సందేహం లేదు.

ట్రైలర్ లోకి వెళ్తే మొదటి నుంచి చివర దాక మొత్తం సస్పెన్స్ ని రేకెత్తిస్తూ సాగింది. ముఖ్యంగా బాక్గ్రౌండ్ స్కోర్ వాళ్ళ కథపై ఆసక్తి పెరిగింది. మరోసారి అజయ్ తన అద్భుతమైన నటన కనపరిచాడు. కొద్దీ రోజుల క్రితం రిలీజ్ అయినా టీజర్ కూడా ప్రేక్షుకులను ఆకట్టుకుంది. చిత్ర తారాగణం విషయానికి వస్తే అజయ్ తో పాటు జ్ఞానేశ్వరి, వివేక్ త్రివేది, ఊర్వశి పరదేశి, ప్రజ్ఞా నయన్, శుభలేఖ సుధాకర్, రాజీవ్ కనకాల, ప్రియ, శ్రీకాంత్ అయ్యంగార్, కిరీటి, రాజ్ తిరందాసు, రవితేజ, మోహన్ నటించారు.

జూన్ 2 న రిలీజ్ అవుతున్న ఈ సినిమా నైజం సీడెడ్ హక్కులని మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ శశిధర్ రెడ్డి కొనుగోలు చేసారు. ట్రైలర్ ద్వారా వస్తున్న రెస్పాన్స్ చూసి చిత్ర బృందం ఎంతో ఆనందంగా ఉన్నారు. థియేటర్స్ లో రిలీజ్ అయ్యాక కూడా పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది చిత్ర యూనిట్ . భరత్ మంచిరోజు మ్యూజిక్ డైరెక్టర్ గ స్వరాలను అందించారు.

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950